# తరంగాలు
## రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...
**94949 23460**



ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి ఆస్త్రం...

హైదరాబాద్
గురువారం
21 నవంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 158
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్డీఏకే పగ్గాలు

- యూపీ ఉప ఎన్నికల్లోనూ బీజేపీకే మొగ్గు
- పలు ఎగ్జిట్ పోల్స్ అంచనాలు

తరంగాలు -న్యూఢిల్లీ

మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో పోలింగ్ ముగియడంతో వెంటనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువడ్డాయి. రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ నేతృత్వంలోని కూటముల అధికార పగ్గాలు చేపట్టే అవకాశం వుందని పలు ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. -మిగతా 2 లో



## గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు విచారణ

### 26వ తేదీకి కోర్టు వాయిదా

హైదరాబాద్,తరంగాలు)
నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే -మిగతా 2 లో



## రాష్ట్రాన్ని దివాళా తీయించారు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్
గ్యారెంటీల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ రాష్ట్రాన్ని దివాళా తీయించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. ఓ విద్యుత్తు సంస్థకు చెల్లించాల్సిన రూ.150 కోట్లను రికవరీ చేసేందుకు ఢిల్లీలోని హిమాచల్ భవన్ జప్తునకు హైకోర్టు ఆదేశాలు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "గద్దెనెక్కడం కోసం అడ్డగోలుగా -మిగతా 2 లో


## మీరేం చేశారో మేమేం చేశామో

# లెక్క తేలుద్దాం




- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్
- కొండపోచమ్మ సాగర్‌లో భూములు గుంజుకున్న చరిత్ర మీది
- కొడంగల్‌లో భూసేకరణ చేస్తే కడుపుమంట దేనికి?
- అభివృద్ధి కోసం ఎవరైనా భూమి కోల్పోవాల్సిందే..
- మూడు రెట్ల పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించాం: వేములవాడ ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం
- రెండుసార్లు పార్లమెంట్‌కు పంపినా 'బండి' రూపాయి తేలేదంటూ వ్యాఖ్య
- రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

తరంగాలు)కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / వేములవాడ
'మీరెన్ని కుట్రలు చేసినా.. కుతంత్రాలు పన్నినా.. పదేండ్లలో మీరు చేసిన అభివృద్ధికి.. పది నెలల కాలంలో మేము చేసిన అభివృద్ధికి పూర్తి లెక్కలు ఉన్నాయి. వాటన్నింటిపైనా చర్చ పెడదాం. ధైర్యం ఉంటే ఒక్కసారి అసెంబ్లీకి రా.. సామీ' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సవాల్ విసిరారు. ప్రజాపాలన విజయోత్సవ యాత్రలో భాగంగా -మిగతా 2 లో




## రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

- హెచ్చరిస్తున్న వాతావరణశాఖ అధికారులు
- హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని సూచన

తరంగాలు -హైదరాబాద్,

హైదరాబాద్ వాసులకు హైఅలర్ట్ .. రాబోయే వారం రోజుల పాటు ఎముకలు కొరికే చలి గ్యారంటీ.. ఇప్పటికే గత రెండు మూడు రోజుల నుంచి సిటీతో పాటు నగర శివారుని కోల్డ్ వేవ్స్ కమ్మేశాయి. ఇదే వెదర్ మరో ఏడెనిమిది రోజుల పాటు ఉంటుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఇటు చలి..మరోవైపు -మిగతా 2 లో




## కులగణన 78 శాతం పూర్తి

### 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి

హైదరాబాద్ తరంగాలు)
రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల గణన బుధవారంనాటికి 78 శాతం పూర్తయ్యింది. ఇప్పటి వరకు 90,56,383, నివాసాలలో సర్వే పూర్తి అయినట్టు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు -మిగతా 2 లో



## ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

- -గెలిచినా.. ఓడినా ఇక్కడే ఉంటా
- -ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నా
- -వైసీపీ పాలనలో రాష్ట్రం దివాళా
- -అప్పుల ఊబిలో తీసుకెళ్లిన జగన్
- -నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరిస్తూ వస్తున్నందుకు ధన్యవాదాలు
- -ఇప్పుడిప్పుడే రాష్ట్రం కుదుటపడుతుంది
- - ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

అమరావతి, తరంగాలు
గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన విజయాన్ని తాను ఎన్నడూ మరిచిపోనని, ఏపీ చరిత్రలో ఎప్పుడూ చూడని ప్రజాతీర్పు వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. -మిగతా 2 లో

## అడ్డదారుల్లో సీఎం అయిన

# రేవంత్ రెడ్డి



- వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ఏముంది
- కెసిఆర్ కలుపుమొక్క కాదు..కల్పవృక్షం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

తరంగాలు -మహబూబ్‌నగర్

సీనియర్ కాంగ్రెస్ నాయకులను తొక్కుకుంటా అడ్డదారుల ముఖ్యమంత్రి అయ్యావు. గెలిచిన తర్వాత పేదలను రైతులను తొక్కుకుంటూ అధికారం అనుభవిస్తున్నావు. రేవంత్ రెడ్డి మాటల్లో శబ్దం ఎక్కువ విషయం తక్కువని అంటూ మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్రావు విమర్శలు గుప్పించారు. వరంగల్ మీటింగ్‌లో తిట్ల పురాణం తప్ప ప్రజలకు, మహిళలకు పనికొచ్చే ఒక మాట కూడా సీఎం రేవంత్ రెడ్డి చెప్పలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కలుపు మొక్క కాదు కల్పవృక్షం అని స్పష్టం చేశారు. కురుమూర్తి దైవదర్శనం అనంతరం మీడియా సమావేశంలో హరీశ్ రావు -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# మహారాష్ట్ర, జార్ఖండ్‌ల్లో మళ్ళీ ఎన్‌డీఏకే పగ్గాలు

(మొదటి తరువాయి)

మహారాష్ట్రలో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి విజయం సాధిస్తుందని అంచనా వేయగా, జార?ండ్‌లో ఎన్‌డీఏకే తిరిగి అధికారమని ఈ సర్వేలు వెల్లడించాయి. ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమిదే మహారాష్ట్రలో అధికారమని మరికొన్ని పోల్స్ పేర్కొన్నాయి. మహాయుతి కూటమికి పీపుల్స్ పల్స్, చాణక్య, మాట్రిజ్ సర్వేలు స్పష్టమైన మెజారిటీని కట్టబెట్టాయి. అదే సమయంలో లోక్‌సాహి మరాఠీ, దైనిక్ భాస్కర్ సంస్థలు మాత్రం ప్రతిపక్ష ఎంవీఏ కూటమికే మొగ్గు చూపాయి.

288సీట్లు గల మహారాష్ట్రలో మెజారిటీ రావాలంటే 145సీట్లు రావాలి. 81 సీట్లు గల జార?ండ్‌లో మెజారిటీకి 41సీట్లు అవసరం. 23న ఓట్ల లెక్కింపు జరగనుంది. జార?ండ్‌లో 81 సీట్లకు గానూ కాంగ్రెస్–జెఎంఎం కూటమికి 53సీట్లు వస్తాయని ఆక్సిస్ మై ఇండియా అంచనా వేసింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకు కేవలం 25సీట్లే వస్తాయని ఇతరులకు మూడు సీట్లు వస్తాయని పేర్కొంది. పలు వార్తా సంస్థలతో కలిసి మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ నిర్వహించింది. మహారాష్ట్రలో బీజేపీకి 150 నుంచి 170 సీట్లు వస్తాయని జోస్యం చెప్పింది. 48శాతం ఓట్లు లభిస్తాయని పేర్కొంది. కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలకు కేవలం 110 నుంచి 130 సీట్లు వస్తాయని పేర్కొంది. ఈ కూటమికి 42శాతమే ఓట్లు లభిస్తాయని తెలిపింది. పది శాతం ఓట్లతో ఇతరలకు 8 నుండి 10సీట్లు ఇచ్చింది.

ఇక జార?ండ్‌లో ఎన్‌డీఏకు 42 నుంచి 47సీట్లు వస్తాయని మాట్రిజ్ ఎగ్జిట్ పోల్స్ పేర్కొన్నాయి. ఇండియా బ్లాక్‌కు కేవలం 25 నుంచి 30 సీట్లు మాత్రమే వస్తాయని పేర్కొంది. మహాయుతికి 175 నుంచి 195సీట్లు వస్తాయని పీపుల్స్ పల్స్ సర్వే అంచనా వేసింది. ఎంవీఏకు కేవలం 85 నుండి 112 సీట్లు వస్తాయని, ఇతరులకు 7–12 సీట్లు వస్తాయని చెప్పింది. జార?ండ్‌లో ఎన్‌డీఏకు 44–53 సీట్లు, ఇండియా బ్లాక్‌కు 25–37సీట్లు, ఇతరులకు 5–9సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఇండియా బ్లాక్‌కు 45శాతం ఓటు వాటా రాగా, ఎన్‌డీఏకు 37శాతం ఓటు వాటా లభిస్తుందని ఆక్సిస్ మై ఇండియా జోస్యం చెప్పింది.

పి–ఎంఎఆర్‌క్యు అనే మరో సంస్థ మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 137–157సీట్లు వస్తాయని అంచనా వేసింది. అదే సమయంలో ఇండియా బ్లాక్‌కు చెందిన ఎంవిఎకు 126–146సీట్లు, ఇతరులకు 2–8సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఎలక్టోరల్ ఎడ్జ్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ఎంవీఏకు 150 స్థానాలు కట్టబెట్టింది. మహాయుతికి 121 సీట్లు, ఇతరులకు 20సీట్లు వస్తాయని పేర్కొంది.

పోల్ డైరీ అంచనాల ప్రకారం మహారాష్ట్రలో ఎన్‌డీఏకు 122–186, ఎంవిఎకు 69–121, ఇతరులకు 12–29 సీట్లు వస్తాయి.

చాణక్య స్ట్రాటజీస్ సర్వే ప్రకారం, మహాయుతికి 152–160, ఎంవీఏకు 130–138, ఇతరులకు 6–8 సీట్లు వస్తాయి.

మహారాష్ట్రలో మహాయుతి, ఎంవిఎ మధ్య హెూరా హెూరీ పోరు వుంటుందని లోక్‌షాహి రుద్ర సర్వే పేర్కొంది. వరుసగా 128–142సీట్లు, 125–140 సీట్లు లభిస్తాయని పేర్కొంది. ఇతరులకు 18నుండి 23వరకు సీట్లు రావచ్చని అంచనా వేసింది. లోక్‌పాల్ నిర్వహించిన ఎగ్జిట్ పోల్ ప్రకారం 37–40శాతం ఓట్ల వాటాతో మహాయుతి 115–128 స్థానాలు గెలుస్తుందని అంచనా వేసింది.

43 నుండి 46శాతం ఓట్ల వాటాతో 151 నుండి 162 మధ్య సీట్లు గెలిచి ఎంవిఎ విజయం సాధిస్తుందని పేర్కొంది. 16 నుంచి 19శాతం ఓట్ల వాటాతో ఇతరులు ఐదు నుంచి 14సీట్లు గెలుపొందుతారని అంచనా వేసింది. ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు నిర్వహించిన ఉప ఎన్నికల్లో బీజేపీ ఐదు నుంచి ఏడు స్థానాలు గెలుచుకుంటుందని కొన్ని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. ఢిలీ యూనివర్సిటీకి చెందిన సెంటర్ ఫర్ గ్లోబల్ స్టడీస్ (సీజీఎస్) నిర్వహించిన సర్వే మహారాష్ట్రలో మహాయుతి అలయన్స్‌కు, జార?ండ్‌లో ఎన్‌డీఏకు విజయం కట్టబెట్టింది.

# మీరేం చేశారో మేమేం చేశామో లెక్క తేలుద్దాం

(మొదటి తరువాయి)



రాజన్నసిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం రూ.679 కోట్లతో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అక్కడే రాజన్న ఆలయ చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఆనాడు పాదయాత్రలో భాగంగా వేములవాడ రాజన్నను దర్శించుకుని మాట ఇచ్చానని, ఇందిరమ్మ రాజ్యంలో ఇప్పుడీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. గత సర్కారు పడావు పెట్టిన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని కలికోట సూరమ్మ ప్రాజెక్టును పూర్తి చేసి లక్ష ఎకరాలకు సాగు నీరు అందిస్తామని చెప్పారు. పదేండ్లలో రూ.20లక్షల కోట్లు ఖర్చు చేసిన కేసీఆర్.. రూ.100 కోట్లతో వేములవాడ ఆలయ అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన చరిత్ర కేసీఆర్‌దని, ఇప్పుడు అదే వరి ధాన్యం 66 లక్షల ఎకరాల్లో కోటీ 53లక్షల మెట్రిక్ టన్నులు పండిందని వివరించారు.

### కేటీఆర్ ఊచలు లెక్కపెట్టక తప్పదు

'భూ బదలాయింపులపై హరీశ్‌రావు లెక్క చెప్పాలి. అన్ని లెక్కలూ తీయిస్తున్నాం. కొండపోచమ్మ నుంచి కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు కాల్వ ద్వారా నేరుగా నీళ్లు వెళు_న్నాయి. ప్రజలు అధికారం ఇస్తే ఇదేనా మీరు చేసింది? డ్రగ్స్ తీసుకున్న వారు ఇంట్లో దొరికితే కేసు పెట్టకూడదా? బావ మరిది తాగి తందనాలు ఆడితే.. కేటీఆర్ ఎలా సమర్థిస్తారు? విదేశీ మద్యంతో దొరికితే కేసు పెట్టకూడదా? చట్టం అందరికీ సమానమే కేటీఆర్' అని అన్నారు. పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని భూ సేకరణ చేస్తున్నామని, అందుకు అధికారులు వస్తే దాడి చేస్తారా? అంటూ ప్రశ్నించారు. 'నా నియోజక వర్గంపై కేసీఆర్‌కు ఎందుకంత కక్ష? నేనేమీ లక్ష ఎకరాలు సేకరించ లేదు. సేకరిస్తానన్నది నాలుగు గ్రామాల్లో 1100 ఎక రాలు మాత్రమే' అని చెప్పారు. 'నీ ఉరుకులాటలు గమనిస్తూనే ఉన్నా.. ఎంత దూరం ఉరుకుతారో నేనూ చూస్తా. భూ సేకరణపై కుట్ర చేసినందుకు కేటీ ఆర్ ఊచలు లెక్కపెడతారు' అని హెచ్చరించారు. రంగనాయకసాగర్ వద్ద హరీశ్‌రావు ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, భూ సేకరణ కోసం తీసుకున్న భూమిని హరీశ్‌రావు పేరు మీదకు రాయించుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు.

### పార్లమెంటుకు పంపినా రూపాయీ తేలేని 'బండి'

'పొన్నం ప్రభాకర్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రం సాధించారు. కరీంనగర్‌లో బీజేపీ ఎంపీని గెలిపిస్తే జిల్లాకు ఏం ఒరిగింది. రెండుసార్లు పార్లమెంట్‌కు ఇక్కడి నుంచి బండి సంజరుని పంపిస్తే రూపాయి పని కూడా చేయలేదు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కనీసం పార్లమెంట్‌లోనైనా ప్రశ్నించారా? ఈ ప్రాంత అభివృద్ధికి చిల్లి గవ్వనైనా తెచ్చారా..? అంటూ ప్రశ్నించారు. అంతకు ముందు మూడుసార్లు బీఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే వాళ్లు కూడా కరీంనగర్‌కు చేసిందేమీ లేదని అన్నారు. దేశానికి ప్రధానిని అందించిన గడ్డ కరీంనగర్ అని, పరిపాలన ఎలా ఉంటుందో నర్సింహారావు చూపించారని అన్నారు.

త్వరలోనే మిగతా రుణాలు మాఫీ :వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

రూ.30 వేల కోట్ల రైతు రుణాలకుగాను రూ.18 వేల కోట్లు మాఫీ చేశామని, మిగిలిన రూ.12 వేల కోట్ల రుణాలు త్వరలోనే మాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలిపారు. గతంలో 20 శాతమే సాగైన సన్నరకం వడ్లు రూ. 500 బోనస్ ప్రకటనతో ఇప్పుడు 60 శాతం సాగయ్యాయని తెలిపారు.

రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే నాలుగేండ్లలో రూ.లక్ష కోట్లతో నాలుగు లక్షల ఇండ్లు నిర్మించడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఇక్కడి మధ్య మానేరులో నిర్వాసితులకు 4696 ఇండ్లకు రూ.250 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో '2024 రోల్ మోడల్ రెవెన్యూ చట్టం' తీసుకురాబోతు న్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్య నారాయణ, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకుర్, డాక్టర్ సంజరు కుమార్, ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, డీజీపీ జితేందర్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు.

### 50వేల ఉద్యోగాల్లో ఒక్కటి తగ్గినా క్షమాపణ చెబుతా..

పదేండ్లలో 2లక్షల ఉద్యోగాలు ఇచ్చా మని కేసీఆర్ అబద్ధపు లెక్కలు చెప్పారని, తాము అధికారంలోకి వచ్చిన ఈ పది నెలల కాలంలో ఇచ్చిన 50 వేల ఉద్యోగాలను లెక్క కట్టి చూపిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒక్క తల తగ్గినా తాను క్షమాపణ చెప్పేం దుకు సిద్ధంగా ఉన్నానంటూ సవాల్ విసిరారు. రూ.11వేల కోట్ల రుణమాఫీకి కేసీఆర్ ఐదేండ్లు తీసు కున్నారని, 25 రోజుల్లో తాము 23 లక్షల కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేశామని వివరించారు. ఈ లెక్కలన్నీ బయటకు తీసి చర్చకు పెడతామని, ధైర్యం ఉంటే నిజాన్ని ఎదుర్కొనే సత్తా ఉంటే అసెంబ్లీకి రావాలని కేసీఆర్‌కు సవాల్ విసి రారు. 'ఏలేశ్వరం పోయినా శనేశ్వరం వదల లేదన్నట్టుగా' బీఆర్ఎస్‌ను ఓడించినా వాళ్ల తీరు మారలేదని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి సంగతి తేలుస్తామన్నారు.

# అడ్డదారుల్లో సీఎంఅయిన రేవంత్ రెడ్డి

(మొదటి తరువాయి)

మాట్లాడారు. రేవంత్ రెడ్డి నిన్న వరంగల్ ప్రసంగంలో 50 సార్లు కేసీఆర్ పేరు జపం చేశాడు. ప్రజలు కేసీఆర్‌ను గుర్తు చేసుకుంటున్నారు. ఓటమి భయం మొదలై కేసీఆర్‌పై ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కేసీఆర్‌కు రేవంత్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్న వ్యత్యాసం ఉంది. ఈ రాష్ట్రానికి నువ్వు ముఖ్యమంత్రి అయ్యావు అంటే అది కేసీఆర్ పెట్టిన భిక్షనే. కేసీఆర్ ఆదేశిస్తే మూడుసార్లు రాజీనామా చేశాను. పంద్రాగస్టు లోపల పూర్తి రుణమాఫీ నువ్వు చేసుంటే రైతుల కోసం నేను రాజీనామా చేసేవాడిని. నిన్న వరంగల్ సభలో ఏదైనా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారేమో అని ఆశపడ్డాను. పూర్తి రుణమాఫీ చేస్తానని చెప్తాడేమో అనుకున్నాము కానీ చెప్పలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. మహబూబ్ నగర్ బిడ్డనని చెప్పుకుంటూ మహబూబ్ నగర్ పేరును చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. మాటతప్పి పాలమూరు పేరు చెడగొడుతున్నాడు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి అబద్దాల నోటికి మొక్కాలి. అబద్దాలు ఆడడమే రేవంత్ రెడ్డి డిఎన్ఏ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరు ఏమీ కోల్పోలేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. రైతుబంధు, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధును ప్రజలు కోల్పోయారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# గ్రూప్-1పిటిషన్లపై హైకోర్టు విచారణ

(మొదటి తరువాయి)

అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# కులగణన 78 శాతం పూర్తి

(మొదటి తరువాయి)

సర్వేలో ములుగు జిల్లా ప్రథమస్థానంలో ఉండగా జనగాం, నల్గొండ జిల్లాలు ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నాయని పేర్కొన్నారు. కామరెడ్డిలో 93.3 శాతం, మంచిర్యాల 93.2 శాతం, యాదాద్రి భువనగిరి 92.3 శాతం, నిజామబాద్ 91 శా తం, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 90.9 శాతం జగిత్యాల 90.6 శాతం చొప్పున సర్వే పూర్తి చేశారని వివరించారు. గ్రేటర్ హైదరా బాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో 25,05, 517 నివాసాలు సర్వే చేయల్సి వుండగా, ఇప్పటి వరకు 13,91, 817 నివాసాల్లో (55.6 శాతం) సర్వే పూర్తయినట్టు తెలిపారు.

# రాష్ట్రాన్ని దివాళా తీయించారు

(మొదటి తరువాయి)

గ్యారెంటీలు ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పరిపాటిగా మారింది.

చేతికందినన్ని అప్పులు చేయడం, ఆఖరికి ఉన్న ఆస్తులు జప్తు చేయించుకునే పరిస్థితికి రావడం దారుణం. ఇది ఏ జూదగాని ఇంటి కథ కాదు. సాక్షాత్తు హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరు. అదే రీతిలో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ఏమేం విక్రయిస్తారో రాహుల్ గాంధీ చెప్పాలి" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# రాబోయే వారం రోజులపాటు ఎముకలు కొరికే చలి

(మొదటి తరువాయి)

సీజనల్ వ్యాధులు విజృంభించే ఛాన్స్ ఉండటంతో నగరవాసులు బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌పై చలి పగబట్టింది. జంటనగరాల్లో చలి తీవ్రత పెరిగింది. నగరశివారులో గత రెండు, మూడు రోజుల నుంచి కోల్డ్ వేవ్స్ వణికిస్తున్నాయి. ఇది మరో వారం రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీంతో ఉదయం పూట మార్నింగ్ వాకర్స్, ఇంటి నుంచి బయటకి వెళ్లే ఉద్యోగస్తులు వణికిపోతున్నారు. హైదరాబాద్ నగర శివారులోని ఇబ్రహీంపట్నంలో రికార్డ్ స్థాయిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 12.4, %దీఎజూ%లో 12.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వచ్చే వారం రోజుల్లో చలి తీవ్ర మరింత పెరిగే ఛాన్స్ ఉందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించడంతో జనం వణికిపోతున్నారు. ఎముకలు కొరికే చలితో నరకం చూడటం గ్యారంటీ అని బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు తగ్గాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. అటు దక్షిణ తెలంగాణలో సాధారణ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లో చలి పులి వణికిస్తుంది. సింగిల్ డిజిట్‌కు పడిపోయింది ఉష్ణోగ్రత. కొమురంభీం జిల్లా సిర్పూర్ యులో రికార్డ్ స్థాయిలో 9.7 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదు అయింది. గిన్నెదరి 10.3 , తిర్యాణి 10.8, కెరమెరి 12.3, వాంకిడి 12.5, ఆసిపాబాద్ 12.7 , జైనూర్ 13.7 గా ఉష్ణోగ్రత నమోదయ్యింది. మంచిర్యాల జిల్లా జన్నారంలో 13.5, ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ 11.5, బేల 11.9, చాప్రాల 12.1, అర్లి టి 12.1 సెంటిగ్రేట్ ఉష్ణోగ్రత నమోదయింది. మరోవైపు శీతాకాలంలో సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వింటర్‌లో శ్వాసకి సంబంధించిన సమస్యలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయని హెచ్చరిస్తున్నారు. వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని, హెల్తీ ఫుడ్ తీసుకోవాలని సూచిస్తున్నారు. వారం రోజుల పాటు చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ఇటు హైదరాబాద్‌వాసులతో పాటు ఉత్తర తెలంగాణ ప్రజలు వణికిపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉండటంతో భయంతో బెంబేలెత్తిపోతున్నారు.

# ఏపీ ప్రజలు ఇచ్చిన విజయాన్ని ఎప్పుడు మరిచిపోను

(మొదటి తరువాయి)

2024 ఎన్నికల్లో ప్రజల తిరుగుబాటు కనిపించిందని తెలిపారు. "నాలుగు దశాబ్దాలుగా నన్ను ఆదరించారు. అందరికంటే ఎక్కువ సార్లు నన్ను ప్రజలు సీఎం చేశారు. ఎన్నో ఇబ్బందులు పెట్టారు.. జైలుకు కూడా పంపారు. బాంబు దాడి నుంచి శ్రీవారే నన్ను కాపాడారు. నేను ఏ తప్పూ చేయలేదు. సీఎం అయ్యాక రాష్ట్రాన్ని బాగు చేస్తారా.. చేయగలుగాతాము అనే నమ్మకం ఉందా అని పలువురు నన్ను అడిగారు. నేను పారిపోను.. పారిపోలేను. అధికారం ఉన్నా.. అధికారం లేకపోయినా ప్రజల కోసమే పనిచేశాను. ఇప్పుడు కూడా ప్రజలు తీర్పు ఇచ్చి నన్ను గెలిపిస్తే.. అభివృద్ధి చేసి తీరుతాను అని ప్రతిజ్ఞ చేసి ముందుకు వచ్చాను" అని సీఎం పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని తెలిపారు. రాత్రికి రాత్రి ఏదీ జరిగిపోదన్నారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం వెంటిలేటర్‌పైకి వెళ్లిందన్నారు. కీలక సమయంలో ప్రజలు ఘన విజయం అందించారని చెప్పారు. ఢిల్లీలో పరపతి పెరిగిందని.. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రం ఇప్పుడిప్పుడే గాడిన పడుతోందన్నారు. 64 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే పెన్షన్లు రూ.4వేలకు పెంచామని చెప్పారు. విజయవాడ వరదల సమయంలో సీఎం సహాయనిధికి రూ.500 కోట్లు విరాళంగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులు శాపాలుగా మారాయన్నారు. ఎంత తవ్వితే అన్ని తప్పులు బయటపడుతున్నాయన్నారు. వైసీపీ అప్పులతో ఏపీ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని విమర్శించారు.

# మురికివాడల్లో మౌలిక వసతులు కల్పించాలి





-వరంగల్ కు నిధుల కేటాయింపు హర్షనీయం

-పనులు సకాలంలో పూర్తి చేయాలి

-సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు



**వరంగల్ ప్రతినిధి,నవంబర్19(తరంగాలు):** వరంగల్ నగరంలోని స్లమ్ ఏరియాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం వరంగల్ జిల్లా సిపిఐ విస్తృత స్థాయి సమావేశం గీసుకొండ మండలం గొర్రెకుంటలో గుండె బద్రి అద్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు హాజరై మాట్లాడుతూ వరంగల్ నగరానికి రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించామని చెప్పడం హర్షనీయమని, ఇప్పటికైనా నగరంలోని పెండింగు సమస్యలను పాలకులు పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సహా అన్ని రకాల పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. అలాగే పేదలు నివసించే మురికివాడల్లో, స్లమ్ ఏరియాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పూనుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇండ్లు లేని పేదలు భూపోరాటాలు నిర్వహించి ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్నారని, వారికి ఇంటి పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది సిపిఐ ఆవిర్భావం జరిగి శత సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో,వాడవాడలా వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, జిల్లా నాయకులు తోట చంద్రకళ, గన్నారపు రమేష్,బుస్సా రవిందర్,దండు లక్ష్మణ్, గుంపెల్లి మునీశ్వరుడు, కందిక చెన్నకేశవులు,తాళ్లపెల్లి రహేలా,శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆట స్థలం కోసం భూమిని చదును చేయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 20,(తరంగాలు)** యువత క్రీడలల్లో ముందు ఉండాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ఆదేశాల అనుసారంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వారి సహకారం తో 14 డివిజన్ లో సుందరయ్య నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుందరయ్య నగర్ పక్కన 200 ఫీట్ల రోడ్డు ఆవరణలో జెసిబి బ్లేడ్ పెట్టించి స్థలాన్ని క్లీన్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 14 డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషకరమని అన్ని గ్రామాలు కూడా యువత ఆదర్శంగా ఇలానే నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నీలం రాజేష్, యూత్ నాయకులు సంగర బోయిన రాజేష్ కన్నా, మండల నాగరాజు,బస్కుల కృపాదానం,చిలువేరు అరవింద్,నిశాకర్ మరికొందరు యువకులు పాల్గున్నారు.ం

## బలహీన వర్గాలకు చెందిన రైతు భూమిని ఆక్రమించుకున్న ఇండియా సిమెంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

బీసీ కమిషన్లో ఫిర్యాదు చేసిన బీసీ నేత లింగంగౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్20(తరంగాల):** నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారులో ఉన్న బలహీన వర్గాలకు చెందిన బీసీ దారగాని వెంకటేశ్వర్లకు చెందిన భూమి సర్వే నెంబర్ 483లో 1.24 భూమిని గత 40 సంవత్సరాలుగా అతను సాగు చేసుకుంటున్న స్థానికంగా ఉన్న ఇండియా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం భూమిని అక్రమించేందుకు ప్రయత్నిస్తూ నాలుగు రోజుల క్రితం పరిశ్రమ వారు మంది మార్బలంతో యంత్రాలతో వచ్చి సాగు చేసుకుంటున్న భూమిని ధ్వంసం చేయడమే కాకుండా చుట్టూ ఉన్న కడీ లను పెన్సింగ్లను సైతం విరగగొట్టారు గతంలో కూడా ఈ పరిశ్రమలు ఇబ్బందులు పెడితే భూ యజమాని ధారగాని వెంకటేశ్వర్లు మిర్యాలగూడ కోర్టు ను ఆశ్రయించగా ఆయనకి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందని,జిల్లా కోర్టులో కూడా ఆయనకే అనుకూలంగా తీర్పునప్పటికీ బీసీ రైతును ఇబ్బందులకు గురి చేస్తూ అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అయనకు న్యాయం చేయాలనీ లింగంగౌడ్ ఫిర్యాదు చేశారు.

## మహబూబాబాద్ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**కేసముద్రం,నవంబర్ 20, (తరంగాలు)** గురువారం రోజున ఉదయం 9:30 గంటలకు మహబూబాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్యక్రమం కలదని,కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు విచ్చేయుచున్నారు కావున కేసముద్రం మండల అన్ని గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేసముద్రం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ పిలుపునిచ్చారు.మండల మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ మండల కమిటీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ మండలా అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు,ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలోకేసముద్రం మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,,టౌన్ పార్టీ ప్రెసిడెంట్ వీరు నాయక్,వార్డు సభ్యులు బిర్రు వెంకన్న,బుర్ర కుమార్ పిలుపునిచ్చారు.

## బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ కంటి ఆపరేషన్ తర్వాత కళ్ల జోడుల పంపిణీ





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 20 (తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్రగూడెం టీకేవీ రంగాచార్య - రంగనాయకమ్మ మెమోరియల్ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాధవి దంపతుల ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ పూర్తయిన వారికి కళ్ల జోడులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నిరుపేదలకు ఉచితంగా కంటి చికిత్స అందిస్తూ వారికి చూపుని అందిస్తున్న లయన్స్ క్లబ్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇలాగే వారి సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటూ, గ్రామాలలో కూడా వారి సేవలను అందించాలని కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ



**కేసముద్రం, నవంబర్ 20, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కేసముద్రం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధన్న సరి మరియు కేసముద్రం వారు నిర్వహించు ఉప్పరపల్లి,కేసముద్రం విలేజ్,కల్వల వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.సెంటర్లో ఉన్నటువంటి అరైవల్ రిజిస్టర్,మాయిచ్చర్ మిషన్,సెంటర్లో ధాన్యం పోసుకున్న రైతుల యొక్క ధాన్యం తేమ శాతం,తనిఖీ చేసినారు.అదేవిధంగా హస్కర్ మరియు,క్యాలిఫర్ మెషిన్లతో, సన్న వడ్లు,మరియు దొడ్డు వడ్లు గుర్తించే విధానాన్ని స్వయంగా పరిశీలించారు.అదేవిధంగా సొసైటీ సెంటర్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాల మీద సొసైటీ సి ఓ లకు పలు సూచనలు చేశారు.ప్రతి సెంటర్కు కావలసిన టార్పాలిన్ పట్టాలు,ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.సన్న ధాన్యం మరియు దొడ్డు ధాన్యానికి వేరువేరుగా సెంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి సెంటర్ ఇంచార్జ్ లు ప్రతిరోజు రైతుల వారిగా సెంటర్లో ఉన్నటువంటి,వరి కుప్పల తేమశాతాన్ని పరిశీలించి,అరైవల్ రిజిస్టర్లో నమోదు చేయాలని,ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి ప్రతిరోజు మాయిచ్చర్ వచ్చినటువంటి ధాన్యానికి ఎఫ్ ఏ క్యూ అయిన పిదప, రైతులకు టోకెన్ జారీ చేయాలని వారు సూచించారు.ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారులు,సొసైటీ సీఈఓ లు ప్రతిరోజు ప్రతి సెంటర్ ను విజిట్ చేయాలని వారు తెలిపారు.టోకెన్ ఇచ్చిన ధాన్యానికి ఎప్పటికప్పుడు కాంటాలు నిర్వహించి,మిల్లులకు తరలించాలని వారు సూచించారు.నిబంధనలు పాటించని సెంటర్ ఇన్చార్జిల,అధికారుల మీద చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.అదేవిధంగా రైతులు వారు పండించిన ధాన్యానికి వారి పంట క్షేత్రాలలోనే శుభ్రపరుచుకుని మట్టి పెల్లలు,తాలు లేకుండా,తేమ శాతం 17 లోపు ఉండేటట్టుగా చూసుకొని సెంటర్కు తీసుకొచ్చి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కేసముద్రం ఎర్రయ్య,కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.



వెంకన్న,సొసైటీ సీఈవోలు గోపాల మల్లారెడ్డి, ఎస్ వెంకటాచలం, ఎం పి ఓ వరప్రసాద్, ఆయా క్లస్టర్ల వ్యవసాయ విస్తరణ అధికారులు రవి వర్మ, రాజేందర్ ,పంచాయతీ సెక్రటరీలు,సెంటర్ ఇన్చార్జిలు,రైతులు గుండు దామోదర్, కత్తెరసాల మహేందర్, కమటం స్వామి, పెదగాని సారయ్య, కీర్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రను జయప్రదం చేయండి

-ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** కరీంనగర్ నుండి వేములవాడ వరకు నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల విజయ సంకల్ప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం వలిగొండ మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కరీంనగర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో జరిగే విజయ సంకల్ప మహా పాదయాత్ర లో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కోకన్వీనర్ శీలం స్వామి,జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,జిల్లా అధ్యక్షుడు గంధమల్ల బాలయ్య,మహిళా విభాగం అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, బత్తిని రవీందర్, ఎక్కలదేవి శ్రీనివాస్, పుసునూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనకు ఆదర్శ పాఠశాల జాఫర్గడ్ విద్యార్థులు





**జఫర్గడ్ నవంబర్ 20(తరంగాలు):** మండలంలోని ఆదర్శ పాఠశాలలోని ఒకేషనల్ విభాగంలోని బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్స్ చదువుతున్న విద్యార్థులు బ్యూటీ అండ్ వెల్నెస్ టీచర్ మమత ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ లోని బ్యూటీ పార్లర్ కి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి పర్యటన వల్ల విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకోవడం జరుగుతుంది. దానితోపాటు భవిష్యత్తులో విద్యార్థులు స్వయం ఉపాధి పొందడానికి వీలు పడుతుందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె శ్రీకాంత్ చెప్పారు.

## కళ్లకు గంతలు కట్టుకొని విద్యార్థుల నిరసన

**-పెండింగ్ ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి**
**-హనుమకొండ కేడిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు కళ్లకు గంతలు కట్టుకొని ప్లకార్డు ప్రదర్శన**
**-విద్యారంగాన్ని విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**
**-ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషకుని సంతోష్**



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 20 (తరంగాలు)** అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాష బోయిన సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బకాయిలను విడుదల చేస్తామని, విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తామని, విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7శాతం నిధులు విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తుందన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకి ఈ నెలలో సెమిస్టర్ పరీక్షలు ఉన్నప్పటికీ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు నిరవధికసమ్మె చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు కష్టతరంగా మారుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వం ప్రవేట్ డిగ్రీ కళాశాలతో చర్చలు జరిపి బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసర బోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు సిపతి వినయ్, సంధ్య, ప్రవళిక, రూబియానా, రాము,రాజు, అనిల్,వినయ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లితండ్రుల జ్ఞాపకార్థకంగా వాటర్ క్యాన్లను పంపిణీ





**-పంపిణీ చేసిన కొత్త రామచందర్ యాదవ్**
**-ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడుపాశం భాస్కర్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన భాజపా కిసాన్ మోర్చా మండల పార్టీ అధ్యక్షుడు కొత్త రామచందర్ యాదవ్ వారి తల్లిదండ్రులైన కొత్త పెద్దలు బుచ్చమ్మల జ్ఞాపకార్థం మంచినీటి క్యాన్లను వెంకటాపురం గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ అధ్యక్షత వహించగా జిల్లా పార్టీ అధ్యక్షుడు పాశం భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్త రామచందర్ యాదవ్ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వెంకటాపురం గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ చేయడం ద్వారా సేవా కార్యక్రమాలు చేయడానికి మును ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు కొత్త రామచంద్ర యాదవ్ చేసే సేవా కార్యక్రమాలను సహకారం అందించాలని గ్రామ ప్రజల్ని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని 70 సంవత్సరాలు దాటిన వృద్ధులు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మన బీబీనగర్ దగ్గర గల ఎయిమ్స్ ఆస్పత్రిలో వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేసిన ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలని వివరిస్తూ గ్రామాలలో రోడ్లు,మంచినీటి వ్యవస్థ, డ్రైనేజీ వ్యవస్థ,మరుగుదొడ్ల, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిరుపేదలు ప్రజలకు అందించడం జరిగిందని అదేవిధంగా ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. కేంద్రం అమలు చేసే అభివృద్ధి కార్యక్రమాలని గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని గ్రామ ప్రజలని కోరారు. అనంతరం వెంకటాపురం గ్రామవాసి కొత్త రామచందర్ యాదవ్ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల పేరు మీద 400 మంచినీటి కాన్లను గ్రామ ప్రజలకు ప్రతి కుటుంబానికి ఒక క్యాన్ చొప్పున అంద చేస్తున్నానని మును ముందు గ్రామానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ కొత్త నరసింహ, భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ బందారపు లింగస్వామి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సి,ఎన్,రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల యాదిరెడ్డి,సీనియర్ నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్, రాచకొండ కృష్ణ, సీనియర్ నాయకులు సీలోజు శ్రీరాములు, కణతాల అశోక్ రెడ్డి, రంజిత్ రెడ్డి, వెంకటేశం,ఎలగందుల రవీందర్,నాగయ్య, బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ పై దాడి నీచమైన చర్య ..

**-బోల్లమల్ల నర్సింగ రావు**



**కుత్బుల్లాపూర్ తరంగాలు** నియోజకవర్గంలో జర్నలిస్టులపై దాడి చేయడం నీచమైన చర్య అని దిశ దిన పత్రికలో ఓ నిర్మాణ సంస్థపై వాస్తవ కథనాలు ప్రచురించిన దుండిగల్ దిశ విలేకరి పై దాడిని కండిస్తున్నట్లు మాల మహానాడు సెక్రటరీ జనరల్ బోల్లమల్ల నర్సింగ రావు మాల తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరాలు మారినా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. దుండిగల్ లో దిశ విలేకరి మద్దయ్య పై త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ ఎండి పసుపులేటి సుధాకర్ సిబ్బంది తోపాటు కొందరు అగ్రకులాల వారిని పురిగొల్పి చేసిన దాడిని దళిత హక్కుల పోరాట సమితి దృష్టికి తీసుకెళ్లి త్వరలో దళిత సంఘాల ఐక్యతతో రాస్తా రోకోలు,ధర్నాలు నిర్వహిస్తున్నట్లు హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా దళితులపై దాడులు ఆగడం లేదన్నారు. దళిత విలేకరిపై చేసిన దాడిని మాల మహానాడు రాష్ట్ర కమిటీ తరుపు కండిస్తున్నామని దాడు చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి శిక్ష పడే చూడాలని పోలీస్లకు విజ్ఞప్తి చేశారు. బౌరంపేట,డి. పోచంపల్లి పరిధిలో నిర్మిస్తున్న త్రిపుర ల్యాండ్ మార్క్ నిర్మాణ సంస్థ ప్రభుత్వ స్థలాలు, కుంటలు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడితే వాస్తవ కథనాలు రాయడం తప్పా అని అన్నారు. మండలం మేజిస్ట్రేట్ అయిన తహసీల్దారు,అధికారుల సమక్షంలో దళితులపై దాడులు నిర్వహించడం క్షమించరాని నెరమన్నారు. అటువంటి వారిని న్యాయ స్థానం కఠినంగా శిక్షించాలన్నారు. త్వరలో బాధితుని తరుపున న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు

## స.హ.చట్టం సూచిక బోర్డులు అన్ని కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలి

**-నల్లబెల్లి మండల తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన**
**-నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షుడు విజేందర్, ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్**



**నల్లబెల్లి,నవంబర్ 20 (తరంగాలు):** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 సూచిక బోర్డులు నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం నర్సంపేట అధ్యక్షుడు విజేందర్, ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ అన్నారు .బుధవారం సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 సొసైటీ ఆధ్వర్యంలో నల్లబెల్లి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాచార హక్కు రక్షణ చట్టం నర్సంపేట అధ్యక్షుడు విజేందర్, ఉపాధ్యక్షుడు రొట్టె సురేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ బద్ధమైనటువంటి సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 5(1)(2) ప్రకారం మండలంలోని గ్రామ స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల యందు సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయలని,కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డుల యందు గల అసంపూర్తి సమాచారాన్ని పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 4(1) (8) (ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన 17. అంశాల సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచగలరని కోరారు. సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 26 ప్రకారం గ్రామస్థాయి వరకు సమాచార హక్కు చట్టంపై ప్రజలకు శాఖాంపరమైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట యూత్ అధ్యక్షుడు అడ్డ సతీష్ ,పరకాల డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ళ అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

**-సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల పిలుపు**
**-తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయపర్తి సోమయ్య**



**జఫర్గడ్ నవంబర్20(తరంగాలు):** కేంద్ర ప్రభుత్వం భారతదేశ రైతాంగానికి రాతపూర్వకంగా రాసి ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు లు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఉప తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. రాపర్తి సోమయ్య మాట్లాడుతూ దేశంలోని రైతులు పండించిన అన్ని రకాల పంటలకు 50% కలిపి మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధ కొనుగోలు హామీ ఇవ్వాలని ,దేశవ్యాప్తంగా రైతాంగానికి ఉన్నటువంటి పంట రుణాలను మాఫీ చేయాలని భూసేకరణ 2013 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతాంగానికి రైతు భరోసా వానాకాలం యాసంగి పంటలకు వెంటనే ఇవ్వాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంటలకు బోనస్ ఇవ్వాలని కౌలు రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వారికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక, వ్యవసాయ కార్మిక ప్రజా సమస్యలను పరిష్కరించాలి అన్ని పంటల ఉత్పత్తులకు 50 శాతం కనీస మద్దతు ధర ప్రకటించాలి. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేస్తూ, కాంటాక్ట్ విధానాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని కూలీలకు 200 రోజుల పని దినాన్ని అమలు చేస్తూ, రోజు వారి వేతనం 600 ఇస్తూ, పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులను గుర్తించి కౌలు రైతులకు రావలసిన అనేక పథకాలను కౌలు రైతులకు ఇవ్వాలని సూచించారు. అధిక ధరలను తగ్గిస్తూ, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం పరచాలి. మతాల మధ్య విభజన ఆపి, రాజ్యాంగం లో పొందుపరచుకున్న లౌకిక సాంప్రదాయను కాపాడాలన్నారు. మహిళా సాధికారతను పెంపొందించి, మహిళలు, చిన్నపిల్లలు, గిరిజనులు, మైనార్టీలపై పెరుగుతున్న దాడులను అత్యాచారాలను, అరికట్టాలి అన్నారు. సత్వర న్యాయం అందించే న్యాయవ్యవస్థను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి సోమయ్య జిల్లా అధ్యక్షుడు రైతు సంఘం రైతు సంఘం మండల అధ్యక్షుడు నీరటి కొమురయ్య, ఎర్ర రవి, బొడ్డు సమ్మయ్య, పిన్నింటి సమ్మయ్య, బంగారు చిరంజీవి, బొడ్డు సమ్మయ్య, మల్లయ్య సంపత్తి, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# దేశంలో ఒకే ఎన్నిక విధానం వద్దు...

-రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్




**పాలేరు ఆర్సీ,20 నవంబర్ ( తరంగాలు):** దేశంలో ఒకే ఎన్నిక విధానం తీసుకురావడం వల్ల మతరాజ్యంగా మారుతుంది తప్ప ఏ ఉపయోగం లేదని అందుకే దేశంలో ఒకే ఎన్నిక అవసరం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్. బషీరుద్దీన్ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం గజ్జల వెంకటయ్య భవనంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు దిండు మంగపతి అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షేక్ బషీరుద్దీన్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఒకే ఎన్నిక విధానం తీసుకొచ్చి ఖర్చులు తగ్గిస్తామని చెబుతున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విధానం సరైంది కాదని అన్నారు.ఖర్చు తగ్గించాలంటే అనేక రంగాల్లో వృధాగా పోతున్న వాటిని తగ్గించాలని, కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వాలు ఇస్తున్న రాయితీలు,సహజ వనరులు అప్పగింత లాంటి వాటిని అరికడితే సరిపోతుందని అన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో జరుగుతున్న ఎన్నికల విధానంలో మార్పులు ఎందుకని ప్రశ్నించారు.బిజెపి ఆర్ఎస్ఎస్ కావాలనే మత రాజ్యాంగ మార్చే దానికోసం ఒక ఎనక పద్ధతి తీసుకొస్తున్నాయని, దీనిని అభ్యుదయ వాదులు, ప్రజాతంత్ర వాదులు, విద్యార్థులు యువకులు ప్రజలు అందరు వ్యతిరేకించాలని, దీనిని వ్యతిరేకించడమే నిజమైన దేశభక్తి అని ఆయన గుర్తు చేశారు.ఈ సమావేశంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, మండల నాయకులు నాగాటి సురేష్, దోనేపల్లి వినయ్,వెంకటేష్, జానీ మియా, గోపి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

-డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని, వీటిని విద్యార్థులు, ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకోవాలని నగరడిప్యూటీ మేయర్ పాతిమా జోహారా అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు ముగ్గుల పోటీలలో విజేతలకు డిప్యూటీ మేయర్ బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో చదివి గ్రూప్- 4, ఏఈ, ఎక్సైజ్ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పలువురిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ ఎంఈవో వీరాస్వామి, ఖమ్మం శాంతినగర్ హైస్కూల్ హెచ్ఎం డాన్ బోస్కో,గ్రంథాలయ కార్యదర్శి వి. అర్జున్, గ్రంథాలయ ఉద్యోగుల సంఘం యూనియన్ అధ్యక్షులు రాజు,కార్యదర్శి ఇమామ్, గ్రంథాలయ ఉద్యోగులు భాస్కర్ కనకవల్లి లలిత, కుమారి, రవి బాబు, విజయ కుమారి, రోజా, కిషోర్, శ్రీనివాస్, రోహిత్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలి



**కేసముద్రం, నవంబర్ 20, (తరంగాలు)** కేసముద్రంలో జరిగే ఎమ్మార్పీఎస్ మండల స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎంఆర్పిఎస్ ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన నూతన మండలాల కమిటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం జరుగుతున్నాయని,అందులో భాగంగా కేసముద్రంలో మండలంలో 21 నవంబర్ రోజున నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నూతన మండల కమిటీ ఎన్నిక చేయడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి,ఎమ్మెస్ పి పార్టీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని,కావున వర్గీకరణ సాధన కోసం ప్రతి మాదిగ బిడ్డ కూడా కేసముద్రం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు దగ్గర జరగబోయే ఎంఆర్పిఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక సమావేశానికి హాజరు కావాలని కోరారు.అలాగే 30 సంవత్సరాల మాదిగల ఆకాంక్ష ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం ప్రతి మాదిగ బిడ్డ కూడా ముందు వరుసలో నిలబడి జాతిని గెలిపించుకోవడానికి నడవాలని,ఆలాగే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాం.

## స్థానిక సంస్థల్లో బీసీలకు దామాషా అవకాశాలు కల్పించాలంటే, 73, 74 ఆర్టికల్స్ సవరించాలి

-టీటీడీపీ నాయకులు పోగుల సైదులు గౌడ్



**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 20 (తరంగాలు):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు, అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్, స్థానిక సంస్థల్లో బీసీలకు దామాషా అవకాశాలు తక్కువకు పోవడానికి కారణంగా 73, 74 రాజ్యాంగ సవరణలను గుణపాఠం చేస్తున్నట్లు తెలిపారు. ఆయన అభిప్రాయానికి అనుగుణంగా, ఈ సవరణలు బీసీలకు సరిపడా రక్షణ ఇవ్వకుండా, ఆయా రాష్ట్రాల శాసన సభల నిర్ణయాలకు వదిలిపెట్టినట్లు పేర్కొన్నారు. 2010 లో సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ సీలింగ్ విధించడంతో కూడా, బీసీలకు అవకాశాలు తగ్గిపోవడానికి ప్రధాన కారణంగా నిలిచిందన్నారు.టీటీడీపీ నాయకులు ఈ సవరణలు సవరించాలన్నా, 50% సీలింగ్‌ను ఎత్తివేయాలన్నా, బీసీలకు స్థానిక సంస్థల్లో సరైన అవకాశాలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంగా చెప్పారు. చంద్రబాబు నాయుడు పై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నవారిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 73, 74 ఆర్టికల్స్, 50% సీలింగ్ దృష్ట్యా బీసీలకు సముచిత రిజర్వేషన్లు దొరకాలంటే, కోర్టు జోక్యం లేకుండా, ఈ అంశాలను 9వ షెడ్యూల్లో చేర్చాలని పోగుల సైదులు గౌడ్ వ్యాఖ్యానించారు.

## 15లీటర్ల నాటు సారా పట్టివేత



**జఫర్గడ్ నవంబర్ 20 (తరంగాలు ):** మండలంలో అక్రమంగా నాటు సార రవాణా చేస్తున్నరనే నమ్మదగిన సమాచారం మేరకు బుధవారం రోజున టీబి తండా క్రాస్ రోడ్ వద్ద రూట్ వాచ్ నిర్వహించగా నాటుసారా రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుకున్నారు.వారు ధర్మసోతూ రాజా,50 సంవత్సరాలు,లకావత్ హనుమంతు 60 సంవత్సరాలు వీరిద్దరూ టీబీ తండాకు చెందినవారు. వారి దగ్గర 15 లీటర్ల నాటు సారాయి రవాణా చేస్తు పట్టుపడినారు. అలాగే వారి నుంచి రెండు ద్విచక్ర వాహనాలను కేసు నమోదు చేయడం అయినది అని పాలకుర్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బి సంతోష్ రెడ్డి తెలిపినారు. ఈ దాడులలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కే పద్మ,సిబ్బంది ఆర్ నవీన్ కుమార్,టి కుమారస్వామి, మహేష్ వెంకటేష్ పాల్గొన్నారు.

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు విజయవంతం చేయండి



**ఆలేరు ఆర్సీ నవంబరు 20(తరంగాలు) :** గాంధీ గోపాల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024 ను వచ్చే నెల డిసెంబర్ ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంగం ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్ట, జిల్లా యాదాద్రి భువనగిరి నందు నిర్వహించబడును .ఈ కార్యక్రమంలో గాంధీజీ 100 సంవత్సరాల క్రితం ప్రవచించిన అంశాల్ని ఐక్యరాజ్యసమితి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా గుర్తించి ప్రపంచ ప్రగతి కోసం 2030 నాటికి సాధించాలని ప్రకటించింది. ఈ లక్ష్యాలను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ గత దశాబ్దా కాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలలోకి తీసుకు వెళ్తుంది. అవగాహన సదస్సులు , శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆచరించేలా కృషి చేస్తున్నాము . ఈ సదస్సులో గాంధీ సూచించి ఆచరించిన విజ్ఞానాన్ని ముఖ్యంగా సుస్థిర విద్య, సుస్థిర ప్రకృతి వైద్యం, సేంద్రీయ వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, సుస్థిర ఇంధన వనరులు, పర్యావరణం, సుస్థిర క్రీడలు, మహిళా సాధికారకత నీటి సంరక్షణ అంశాలపై సదస్సు నిర్వహించి వీటికి అనుగుణంగా విజ్ఞానాన్ని స్టాల్స్ ద్వారా ప్రదర్శిస్తూ గాంధీ ఫోటో గ్యాలరీ, చరక ప్రదర్శన, గ్రామ నిర్మాణ ఇంజనీర్ల ప్రదర్శన, పురాతన, ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయదారుల పంటల ప్రదర్శన ,ఎద్దు గానుగ ప్రదర్శన, మల్కం గేమ్, యోగా ప్రదర్శన , సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో సుమారు పది రాష్ట్రాల నుండి సేంద్రియ వ్యవసాయం మరియు సమీకృత వ్యవసాయం చేస్తూ వ్యవసాయ రంగానికి కృషి చేస్తూ భూమిని సంరక్షిస్తూ రానున్న తరాలకు పవిత్రమైన పుడమిని అందించే ఉత్తమ రైతు దంపతులకు సుమారు 115 మందికి పుడమిపుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యవసాయ రంగ అధికారులకు, శాస్త్రవేత్తలకు, వైద్యులకు, జర్నలిస్టులకు ,ఎఫ్ ఓ పి లకు కిసాన్ సేవారత్న అవార్డులను 35 మందికి సాంప్రదాయ పద్ధతిలో సత్కరించి, పూజించాలనే సంకల్పంతో గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆలోచనలతో వినూత్న రీతిలో రైతు దేవోభవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి పడమటి పావని కన్వీనర్ గా వ్యవహరిస్తారు.ఈ సమావేశంలో పాల్గొన్నవారు చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గానాల ప్రభాకర్ రెడ్డి బుర్ర దశరథ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మెరుగు మధు, వ్యవసాయ రంగ కన్వీనర్ పడమటి పావని , వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్, యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, ప్రతినిధులు పాలకూర వెంకటేశ్వర్లు ,డాక్టర్ మిరియాల దుర్గాప్రసాద్, వెంకన్న, బాలరాజు ,చిరంజీవి నాయక్, సతీష్, పవన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన

-బి ఎల్ అర్-ఎమ్మెల్యే





**మిర్యాలగూడ ఆర్సీ, నవంబర్ 20(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయం నందు అయ్యప్ప మాలధారణ స్వాముల కోసం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మొదటి రోజు ప్రారంభించిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బి ఎల్ ఆర్ కార్యక్రమ నిర్వాహకులతో కలసి స్వాములకు అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గ స్వాములు అందరూ కలిసి విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులకు, గుడిపాటి నవీన్ బ్రదర్స్, బండారి కుశలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం సీనియర్ కార్యకర్త పెంటమల్ల పుల్లయ్య మృతి

-పార్థివ దేహం పై జెండా కప్పి నివాళులర్పించిన మండల నాయకులు...



**పాలేరు ఆర్సీ,20 నవంబర్ (తరంగాలు):** నేలకొండపల్లి మండలం అప్పలనర్సంపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ కార్యకర్త పెంటమల్ల పుల్లయ్య (61) మృతి చెందాడు.విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పుల్లయ్య పార్థివదేహానికి పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుల్లయ్య మరణం పార్టీకి తీరని లోటు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేలకొండపల్లి మండల నాయకులు నల్లమాస మల్లయ్య,నూకా హనుమంతరావు,తీగ వెంకటేశ్వర్లు,కోలేటి మస్తాన్ రావు,తాటికొండ నాగేశ్వరావు , అప్పలనరసింహాపురం గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామ శాఖ బండారు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# వరంగల్ సభలో అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి నాయకులు

**ఆలేరు ఆర్సీ నవంబరు 20(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో బుధవారం రోజు బిజెపి నాయకులు మంగళవారం రోజు వరంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పైన మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన మండల బిజెపి నాయకులు. బిజెపి మండల శాఖ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గతంలో సోనియా గాంధీ బలిదేవత అన్న వ్యక్తి నేడు దేవత ఎలా అయిందో చెప్పాలి అని అన్నారు. ఇదే రేవంత్ రెడ్డి జెడ్పిటిసి ఎన్నికల్లో కొడంగల్ లో కిషన్ రెడ్డి బొమ్మ పెట్టుకొని జెడ్పిటిసి అయిన సంగతి మర్చిపోయారా కిషన్ రెడ్డి దగ్గరికి వెళ్లి కార్పొరేట్ సీట్ కావాలని అడిగిన విషయం గుర్తు లేదా పుటోకో పార్టీ ఊసరవెల్లి రంగులు మార్చినట్టు మార్చే వ్యక్తి రేవంత్ రెడ్డి,కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డిని విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డిది కాదు అన్నారు. అసలు ఇతను సీఎం అనే పదాన్ని మర్చిపోయి అనిశ్చితవ్యాఖ్యలు చేస్తున్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని తక్షణమే ప్రధానికి కిషన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు లోడి వెంకటయ్య గౌడ్, యువమోర్చా అధ్యక్షులు పైళ్ల ప్రశాంత్, మండల కార్యదర్శి బూడిద నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు యాస శ్రీనివాస్ రెడ్డి, లోడి మహేష్ గౌడ్, బండారు సాయి, గడ్డం స్వామి, మధు, కోరే రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి మాజీ ఎంపీ మాలోత్ కవిత పరామర్శ



**కేసముద్రం,నవంబర్ 20, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి కి చెందిన ఒరుగంటి సూరయ్య ఇటీవల వారి చిత్రపటానికి మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలత్ కవిత పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికితన సానుభూతి తెలియజేసి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా,ఇనుగుర్తి భారాస నాయకులు దికొండ వెంకన్న గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,గుండు నాగన్న, మలిశెట్టి రవి,గుండ్రపల్లి దేవేందర్, వేముల శ్రీనివాస్, మలిశెట్టి శోభన్,హరిచంద్ నాయక్,మంగ్య నాయక్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# నాస్ మాక్ టెస్ట్ ఫలితాలు పరిశీలించిన అధికారులు

**–జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ అజాద్ చంద్రశేఖర్**



**కేసముద్రం,నవంబర్ 20,(తరంగాలు)** బుధవారం మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ మరియు కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి, కేసముద్రం మండలంలోని పలు విద్యా సంస్థలను సందర్శించడం జరిగింది. కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల, కల్వల లోని మోడల్ స్కూల్ మరియు ధన్నసరి లోని సెయింట్ జాన్స్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగింది. గత కొన్ని రోజుల క్రితం జరిగిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే యొక్క మాక్ టెస్ట్ 1 మరియు 2 యొక్క ఫలితాలను పరిశీలించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు హెల్మెంట్ ధరించాలి

**–మధిర టౌన్ పోలీస్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** మధిర పట్టణం లో మధిర టౌన్ పోలీస్ వారు శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో స్కూల్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ గా హెల్మెంట్ అవగాహన కార్యక్రమం ఎస్సై.సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. వాహనం నడిపే వాహనం దారుడు సురక్షితంగా తన గమ్యానికి చేరేందుకు ఎలాంటి ప్రమాదం జరగకుండా చూసుకోవాలి.రోడ్డుపై అడుగు పెడితే చాలు.. ప్రమాదం ఏ రూపంలో ముంచుకు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది.చిన్న నిర్లక్ష్యం సైతం భారీ మూల్యానికి దారి తీస్తుంది.సుఖవంతమైన ప్రయాణానికి,వేగంగా గమ్యస్థానానికి చేర్చే వాహనాలు ప్రాణాలను సైతం గాల్లో దీపాల్లా మార్చేస్తున్నాయి,అయితే ప్రమాదాల నివారణకు,ప్రమాదాల నుంచి ప్రాణాలతో బయట పడేందుకు ఏర్పాటు చేసిన సాంకేతిక,రక్షణ వ్యవస్థలను సైతం వాహన చోదకులు తేలిగ్గా తీసుకోవడంతో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం కంటే తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయి.అలాగే చాలా ప్రమాదాల్లో మరణాల సంఖ్య పెరగడానికి హెల్మెంట్ పెట్టుకోకపోవడం, వాడకపోవడమే కారణమని తెలుస్తోంది.ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెంట్ పెట్టుకుంటే ప్రాణాలు కాపాడుకోవచ్చు,హెల్మెంట్ అన్ని సంధర్భాల్లో దానిని ధరించిన వారి ప్రాణాలను రక్షిస్తాయని చెప్పలేం, కానీ ఏ కాస్త అవకాశం దొరికినా వారిని ప్రాణాపాయం నుంచి బయటపడేసే అవకాశం ఉంటుంది, మధిర పట్టణ ప్రజలందరూ విధిగా హెల్మెంట్ ధరించి వాహనాలు నడిపి ప్రాణాలు కాపాడుకోవాలి.ఈ కార్యక్రమంలో మధిర టౌన్ ఎస్సై.సంధ్య,హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్, కానిస్టేబుల్ కృష్ణ, సైదులు శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ మరియు కాలేజ్ లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలి

**–తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి**

**–ఆహార భద్రత చట్టం ఉల్లంఘనలపై డిఆర్డీవో కు ఫిర్యాదులు అందించాలి**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఏన్కూర్, వైరా, కొణిజర్ల మండలాల్లో ఫుడ్ కమీషన్ సభ్యులు విస్తృతంగా పర్యటించారు.ఆహార భద్రత చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ అన్నారు. బుధవారం తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్, భూక్యా జ్యోతి లు ఏన్కూర్, కొణిజర్ల,వైరా మండలాల్లో పర్యటించి ఏన్కూరులో అంగన్వాడి కేంద్రం,కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల, హిమామ్ నగర్ గ్రామంలో చౌకధరల దుకాణం, కొనిజర్ల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, తనికెళ్ళ గ్రామంలోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు.ఏన్కూరు అంగన్వాడి కేంద్రం తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రంలో ఉన్న కోడిగుడ్ల సైజ్,నాణ్యతను పరిశీలించారు.గర్భిణీ స్త్రీలు,పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం,పోషకాల లోపం పిల్లల గుర్తింపు, అనీమియా గర్భిణీ మహిళల గుర్తింపు,వారికి ఐరన్ మాత్రలు సరఫరా,మొదలగు వివరాలు తెలుసుకున్నారు.ఏన్కూరు కస్తుర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించి బాలికల రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి ఎంత మందికి 12 శాతం ఉందో తెలుసుకున్నారు. కేజీబీవి వంటశాలలో గుడ్ల సైజ్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఏన్కూరులో రేషన్ షాప్ ను తనిఖీ చేసి రేషన్ షాపు పరిధిలో ఆహార భద్రత కార్డులు,అంత్యోదయ కార్డులు ఎన్ని ఉన్నాయి,బియ్యం,ఆయిల్ నాణ్యత గా సరఫరా చేస్తున్నారా లేదా అని పరిశీలించి,రేషన్ కార్డుదారులతో బియ్యం సరిగ్గా సరఫరా అవుతుందా, ఓటిపి సమస్యలు ఏమైనా ఉన్నాయా వంటి వివరాలను ఆరా తీశారు.ఏన్కూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు, మధ్యాహ్నం భోజనం నాణ్యత, పిల్లలకు అందే చదువు, పౌష్టికాహారం వివరాలు తెలుసుకున్నారు. వైరా ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిశీలించి, బియ్యం,చక్కెర స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న బియ్యం, చక్కెర ఎన్ని రోజుల వ్యవధిలో డిస్పోజ్ చేస్తున్నారు, తదితర వివరాలను తెలుసుకున్నారు.కొణిజర్ల పి. హెచ్.సి. పరిశీలించిన ఫుడ్ కమీషన్ సభ్యులు రోగులకు ఎటువంటి వైద్య చికిత్సలు అందిస్తున్నారు, గర్భిణీ మహిళలకు అందించే సేవలు అడిగి తెలుసుకున్నారు. ప్రతినెలా పి. హెచ్.సి.పరిధిలోని సబ్ సెంటర్ల వారీగా 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలను తీసుకుని వచ్చి అవసరమైన చికిత్స అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.గర్భిణీ మహిళలకు అనీమియా ఉంటే చేపట్టే చర్యలను అడిగి తెలుసుకున్నారు. గైనిక్ సేవలు అవసరమైతే జిల్లా ఆసుపత్రికి 102 ద్వారా పంపుతామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తక్కువగా నమోదు కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కొణిజర్ల ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి కిచెన్,స్టోర్ రూం పరిశీలించారు.స్టోర్ రూం లోపాల ఉన్న మెనూ బోర్డును పిల్లలకు కనబడే విధంగా బయట ఏర్పాటు చేసి మెనూ ప్రకారం భోజనం అందించాలని,కూర గాయలు రోజు వారీగా తెచ్చుకుంటున్నార,ఒకే రోజు అన్ని రోజులకు సరిపడ తెచ్చుకుంటున్నార అని అడిగి తెలుసు కున్నారు. ఎప్పటికప్పుడు సరుకులను,నాణ్యతగా తెచ్చి సుచికరంగా వడ్డించి అందించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ,రోజువారీ మూడు పూటలా అందిస్తున్న ఆహారం,కోడిగుడ్లు, తదితర వివరాలను ఆరా తీశారు.తనికెళ్ళ లోని కస్తూరిబా బాలుర రెసిడెన్షియల్ ఉన్నత పాఠశాల సందర్శించి, కిచెన్,స్టోర్ రూమ్, టాయిలెట్లు,తరగతి గదులు పరిశీలించారు.మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ పట్టిక పిల్లలకు అందుబాటులో ఉండే విధంగా ప్రదర్శించాలన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఫుడ్ కమీషన్ సభ్యులు మాట్లాడుతూ...ఆహార భద్రత చట్టం అమలు క్షేత్రస్థాయిలో జిల్లా అధికారులతో కలిసి పరిశీలించామని,ఇందులో గుర్తించిన అంశాలను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహిస్తామని అన్నారు.ప్రతి పౌరుడికి పౌష్టిక ఆహారం హక్కుగా రాజ్యాంగబద్దంగా అందిస్తూ ఆహార భద్రత చట్టం కల్పించిందని అన్నారు.గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నిర్వహణ, పిల్లల బరువు, ఎత్తు, పిల్లలకు బాలామృతం సరఫరా,ఎగ్, భోజనం మెనూ అన్ని పరిశీలించామని తెలిపారు. పిల్లల ఎదుగుదలకు పౌష్టిక ఆహారం అవసరమని రెసిడెన్షియల్ పాఠశాలల్లో పౌష్టికాహారం సరఫరాను పరిశీలించడం జరిగిందని అన్నారు.ఆహార భద్రత చట్టంకు భంగం కలిగితే లబ్దిదారులు ఫిర్యాదు చేస్తే 25 శాతం ఫైన్ తో చెల్లించాల్సి ఉంటుందని, హక్కుల భగ్నం కలిగితే జిల్లా స్థాయిలో పి.డి. డి.ఆర్.డి.ఓ. లకు ఫిర్యాదు చేయాలని అన్నారు. ఆహర భద్రత చట్టంపై విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.ధాన్యం నిల్వలను ఎలా భద్రపరుస్తున్నారు గోదాంలను పరిశీలిస్తున్నామని అన్నారు.వైద్య శాఖ పరిధిలో తీసుకుంటున్న చర్యలను,ఆస్పత్రులు పరిశీలిస్తామని,రేపటి రివ్యూలో అన్ని అంశాలు చర్చిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్,పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ,జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అమృతమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన....

**–బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 20(తరంగాలు):** నెక్కొండ మండలం సూరిపెల్లి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు సురేష్ తల్లి సింగారపు అమృతమ్మ (మాజీ ఉప సర్పంచ్) సంవత్సరికం కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, వివిధ మోర్చ ల నాయకులు,యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు


**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా హౌసింగ్ సొసైటీ సభ్యత్వ నమోదు**

**-సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు సభ్యత్వం**

**-కోలాహలం నడుమ జర్నలిస్టులకు సభ్యత్వాలు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** ఇళ్ల స్థలాల కోసం గత రెండు దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న ఖమ్మం జర్నలిస్టులకు త్వరలోనే ఇళ్ల స్థలాలు వస్తాయని 'స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం తీపికబురు అందించింది.బుధవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సీనియారిటీ ప్రాధాన్యతతో జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా హౌసింగ్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు కనకం సైదులు, బొల్లం శ్రీనివాస్ లు మాట్లాడుతూ...స్తంభాద్రి జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నియమ నిబంధనల మేరకు త్వరలోనే వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రస్తుత అక్రిడిటేషన్ తో పాటు గత సీనియారిటీని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు.జర్నలిస్టులు సభ్యత్వాలు పొందినప్పటికిని వారిపై ఆరోపణలు వస్తే వాటిని రుజువు చేసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని, లేనియెడల హౌసింగ్ సొసైటీ కమిటీ అటువంటి సభ్యత్వాన్ని నిర్దాక్షిణ్యంగా రద్దు చేస్తుందని అన్నారు.జర్నలిస్టులు ఐక్యమత్యంతో త్వరగా ఇళ్ల స్థలాలు పొందాలని జర్నలిస్ట్ యూనియన్లు అభిప్రాయబడ్డాయి. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ, టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, టీయూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు లు మాట్లాడుతూ... జర్నలిస్టులు తమ హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడితేనే సమస్య త్వరగా పరిష్కారం అవుతుందన్నారు. ఇళ్ల స్థలాల విషయంలో హౌసింగ్ సొసైటీకి మా సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. జర్నలిస్టులు ఎవ్వరూ అపోహలకు పోవద్దని, హౌసింగ్ సొసైటీ నియమ నిబంధనలననుసరించి అర్హత కలిగిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు న్యాయం జరుగుతుందని అన్నారు.సోషల్ మీడియా వేదికగా జరిగే దుష్ప్రచారాలను నమ్మొద్దని, జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ



సభ్యులు ఏనుగు వెంకటేశ్వరరావు, వెన్నబోయిన సాంబశివరావు, మైసా పాపారావు, బత్తుల వాసు, ఆలస్యం అప్పారావు,మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకట్రావు,నలజాల వెంకట్రావు,చిర్రా రవి, సత్తుపాటి రామయ్య, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్



నర్సింహుల పేట మండలంలోని వంతడుపుల ముంగిమడుగు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు రైతులకు మేలు చేస్తాయని 500 రూపాయలు క్వింటకు బోనస్ ఇస్తామని తెలిపారు. రైతు మేలుకోరే రైతులను ఆదుకునే ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని వారు అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వరి ధాన్యం ఉత్పత్తిలో అగ్రగామి లో ఉన్నదని తెలంగాణలో మరింత అభివృద్ధి చేస్తామని వారు హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారి వినయ్ విద్యుత్ ఏ ఈ పాండు తహసిల్దర్ నాగరాజు ఐకెపి సీసీ భీముడు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ వ్యవసాయ సహకార సమితి చైర్మన్ రాము బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నేత చిర్ర సతీష్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు కమటం వెంకన్న యాకయ్య మధు లింగన్న ఉపేందర్ రామన్న గౌడ్ నాగేశ్వర్ సీనియర్ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ మెరుగు సత్యనారాయణ మండల మహిళా సంఘాల నేతలు శశి రేఖ అలివేల మంగమ్మ, శోభ, కొమరమ్మ, ఎండి. మహబూబ్ ఖాన్, దప్పు కాటి వెంకన్న మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, గుగులోత్ రవి, కేతయ్య, వెంకన్న ,జయమ్మ పాల్గొన్నారు...

## పాడి పశువులలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

**-పశుగణాభివృద్ధి సంస్థ... పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో**





**కేసముద్రం, నవంబర్ 20,( తరంగాలు)** బుధవారం కేసముద్రం మండలం అర్పనపెల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి పశువులలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ విజయకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సీమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ మరియు ఇనుగుర్తి పశువైద్య అధికారి డాక్టర్ రవీందర్ . వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని ఈ శిబిరంలో 136పశువులు రాగా 69ఎదుకు రాని పశువులు 53దూడలకు నట్టల నివారణ మందులు 8 గెదలకు కృత్రిమ గర్భధారణ 4గేదలకు గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారని అన్నారు.ఇట్టి శిబిరంలో ,గోపాలమిత్ర ఏరియా సూపర్వైజర్ కె రఘువీర్ , గోపాలమిత్రులు ఎస్ సుధాకర్ , మరియు ఎస్.కె సుభాని , గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని అన్నారు.

## పోస్టాఫీస్ లో ఐపిపిబి ఖాతాల ఓపెనింగ్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం.

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

జగ్గయ్యపేట: పట్టణంలోని పోస్టాఫీస్ లో ఐపిపిబి ఖాతాల ఓపెనింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఖాతాదారులు ఐపిపిబి అకౌంట్లకు ఎన్ పి సీ ఐ లింక్ తో పాటు, జిపిపి పాలసీల ఓపెనింగ్, ఆదార్ సీడింగ్ తదితర సేవలను నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, నిధులను ఈ అకౌంటు ద్వారా తీసుకోవచ్చని ఈ సందర్భంగా నందిగామ పోస్టల్ ఇన్స్పెక్టర్ లాహెూర్ విష్ణు తెలిపారు. ఈ అకౌంట్ ఓపెనింగ్ కు ప్రారంభం చేయుటకు ఆధార్ నెంబర్, ఫోన్ నెంబర్, 200 రూపాయలతో ఈ సదవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని, ఈ అవకాశం నవంబర్ నెల ఆఖరి వరకు ఉంటుందని, ఇప్పటివరకు 6000 ఎకౌంట్ లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పోస్ట్మాస్టర్ మాధవ, పోస్టల్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యదర్శి వసంతరావు, బ్రాంచ్ పోస్టుమాస్టలు, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు వాసుదేవ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంకల్ప పాదయాత్ర ఉద్దేశమే రైతు సంక్షేమ రాజ్యం

**-టిఆర్ఎస్(డి) రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణలో అప్పుల నష్టాల్లో కూరుకుపోయిన రైతులను, కౌలు రైతులను పరామర్శించే దిశగా,రైతులకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలను, నాణ్యమైన రసాయనికా క్రిమిసంహారక మందులు మార్కెట్లో లభిస్తున్నాయా?అని టిఆర్ఎస్ (టీ) పార్టీ అధ్యక్షుడు నరాల సత్యనారాయణ ప్రశ్నించారు. గిడ్డంగులు,రైతు మార్కెట్లు రైతులకు అనుకూలంగా ఉన్నాయా అనేది పాదయాత్రలో పరిశీలనకు వచ్చేటట్లుగా ప్రణాళిక చేస్తున్నాం. నిరుద్యోగుల సమస్యలను తెలుసుకునే విధంగా ప్రజా సంకల్ప పాదయాత్ర కొనసాగుతుందన్నారు.35 లక్షల మంది నిరుద్యోగుల ఘోష వింటున్నాం.అవ్వ తాతల కష్టసుఖాలను తెలుసుకుంటాం.పెన్షన్స్ సౌకర్యము, రైతు రుణమాఫీ, రైతు బీమా,కౌలు రైతు భద్రత, రైతుబంధు, అమలయ్యే విధానాన్ని తెలుసుకుంటాం. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్ ఏ విధంగా అమలు



అవుతుంది అనే విధానాన్ని తెలుసుకుంటాం రెవిన్యూ, ఆర్థిక,ఇరిగేషన్,విద్యుత్,మున్సిపల్ శాఖల యొక్క పని విధానం ప్రజలకు ఏ విధంగా ఉంది అనే విధానాన్ని ప్రజాసంకల్ప పాదయాత్రలో తెలుసుకుంటాం. తెలంగాణ ఉద్యమకారులను కలుస్తాం. తెలంగాణ అమరవీరుల కుటుంబాలను కలుస్తాం. వారికి న్యాయం చేసే విధంగా భవిష్యత్తులో మా మేనిఫెస్టోను రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కంచర్ల మంజూష, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మైల సురేఖ,రాష్ట్ర కార్యదర్శి పోచబోయిన రేఖ, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొత్తపల్లి శారద, రాష్ట్ర కమిటీ సభ్యులు గద్దల లక్ష్మి, వల్లూరి శ్రీలత, మందా లావణ్య, స్టేట్ జనరల్ సెక్రటరీ సింగరాజు శ్యామల,సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా కవి సమ్మేళనం

**-ముఖ్య అతిథిగా కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి**

**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)** కాళోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం ఫౌండేషన్ కార్యదర్శి వి.ఆర్. విద్యార్థి అధ్యక్షతన కవి సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కాలంగా వరంగల్ కవిలోకం ఎదురుచూస్తున్నటువంటి వేదిక కాళోజీ కళాక్షేత్రంను ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయమని ఈ సందర్భంగా కాళోజీ ఫౌండేషన్ తరుపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 'పుట్టుక నీది చావు నీది, బతుకంతా దేశానిది' అంటూ జీవితమంతా సమాజం కోసం




అంకితం చేసిన మహా వ్యక్తి,శక్తి కాళోజీ అని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ కవిలోకం ఎదురుచూసిన కల ఆవిష్కృతమైందని కవులు, రచయితలు,కళాకారులు వరంగల్ ను గొప్ప సాంస్కృతిక కేంద్రంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ప్రముఖ కవి బిల్ల మహేందర్ ఆహ్వానం తో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆచార్య బన్న అయిలయ్య, అనిశెట్టి రజిత,ముహమ్మద్ సిరాజుద్దీన్, సీతాల రాఘవేందర్, డిపీఆర్ఓ భానుప్రకాశ్ లతో పాటు కవులు నెల్లుట్ల రమాదేవి, అంజనీదేవి, చింతల కమల, దేవులపల్లి వాణి, మాధారపు వాణిశ్రీ,అన్వర్,తాడిచర్ల రవి, కుమార్ పల్లేరు వీరస్వామి, కార్తీకరాజు, జితెందర్, మహ్మద్ గుల్షన్,ఉమ, రమాదేవి,వందన, రాజమోహన్, వకులవాసు, హాజీనూరానీ,శంకర్ నారాయణ, అనిత, విద్యాదేవి,పెద్ది వెంకటయ్య,మస్నా వెంకటేశ్వర్లు, వి.రవికుమార్, వలబోజు రాంబ్రహ్మాచారి,బూర భిక్షపతి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షయ మిల్క్ పార్లర్ ప్రారంభించిన రానా ప్రతాప్ రెడ్డి





**నర్సంపేట ఆర్సి,నవంబర్ 20 (తరంగాలు):**
నర్సంపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ లో నర్సంపేట వాస్తవ్యులు నల్ల సాగర్ నూతనంగా అక్షయ మిల్క్ పార్లర్(ఎస్ ఆర్ కె డైరీ) ని ఏర్పాటు చేశారు.ఈ ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన అక్షయ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ కె డైరీ మేనేజర్, డైరీ ఆఫీసర్లు, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, నాయకులు, నియోజకవర్గ నాయకులు, యువ మోర్చ నాయకులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.


# అన్నపురెడ్డిపల్లిలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు వేడుక

**-వేడుకలు పాల్గొన్నరాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఆశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపురెడ్డిపల్లిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యా శాఖా ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన బుధవారం ముగిశాయి.చివరిరోజు ముగింపు వేడుకల్లో ఆశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి.రోహిత్ రాజ్ ల తోపాటు డీసీఎంఎస్ చైర్మన్ రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని,విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కొత్వాల ను అతిధులు శాలువా,బొకేలతో సన్మానించారు.గత మూడు రోజులుగా జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతం చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను కొత్వాలను శాలువా,బొకేలతో సన్మానించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా విద్యా శాఖాధికారి ఏం.వెంకటేశ్వరాచారి,చలపతి రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు పిటేటి నర్సింహారావు,కందుకూరి రాము,నున్నా జగదీష్,దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కుడా సక్సెస్ మీట్ నిర్వహించిన చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)**
వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ముఖ్యమైన మాస్టర్ ప్లాన్ 2041, కాళోజి కళాక్షేత్రం పూర్తి అయిన సందర్భంగా బుధవారం కుడా కాన్ఫరెన్స్ హాల్ లో కార్యాలయ సిబ్బందితో సక్సెస్ మీట్ ను నిర్వహించిన చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే ఈ కార్యక్రమంలో పివో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు,సెక్రటరీ మురళీధర్ రావు లు పాల్గొన్నారు.ఎంతో ప్రతిష్టత్మాకమైన కాళోజి కళాక్షేత్రం వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041లు పూర్తి అయిన సందర్భంగా అందరితో సమీక్షించి విజయంగా కేక్ కట్ చేసిన కుడా చైర్మన్,వైస్ చైర్మన్ అనంతరం సిబ్బందిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా కుడా చైర్మన్ మాట్లాడుతూ మనందరి సమిష్టి కృషితో పని చేయటం వలనే కళాక్షేత్రం,మాస్టర్ ప్లాన్ లను పూర్తి చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని, మున్ముందు ఇలానే కష్టపడి పని చేసి ఇతర ప్రాజెక్టు లను పూర్తి చేసుకోవాలని కార్యాలయం సిబ్బందిని కోరారు. కుడా అభివృద్దే అన్ని నియోజకవర్గాల అభివృద్ధి కాబట్టి చిత్తశుద్ధితో పనిచేయాలని సిబ్బందిని కోరారు.

# నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**-యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి డిమాండ్**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)**
హనుమకొండ జిల్లా కేంద్రంలో విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరైన యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యారంగంలో సమూలమైన మార్పులు తీసుకువస్తామని విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని కలబొల్లి మాటలు చెబుతూ విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరణ,కార్పొరేట్ చేసే విధంగా విధానాలను ముందుకు తీసుకొస్తుందని అన్నారు.అందుకని నేడు దేశవ్యాప్తంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు కోసం కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుంది దీనివల్ల రాష్ట్రంలో దేశంలో పేద బలుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులకు దూరం అయ్యే ప్రమాదం ఉందని తెలిసినా నూతన విద్యా విధానాన్ని అమలు చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది కొన్ని రాష్ట్రాలు నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకించినప్పటికీ బలవంతంగా రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నం చేస్తుంది.ప్రాథమిక పాఠశాల నుండి మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు విద్యను ఆదానీ అంబానీ లాంటి కార్పొరేట్ బాబులకు అప్పగించే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు అనేది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. ఈ నూతన విద్యా విధానాన్ని అమలు చేయకుండా విద్యార్థులు మేధావులు విద్యావేత్తలు అందరు కలిసి రావాలని సూచించారు.మరోవైపు రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ రోజు రోజుకు కుంటుబడుతూ వస్తుందన్నారు. సంవత్సరం పూర్తి కావస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం విద్యారంగంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వివరించడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రజలు విద్యార్థులు మార్పు కోరుకున్నారు కానీ రేవంత్ రెడ్డి సీఎం అయిన నుంచి విద్యార్థులకు ఇప్పటివరకు ఏమి చేయలేకపోయారని కనీసం విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ కూడా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో గురుకుల హాస్టల్స్ ఫుడ్ పాయిజన్ లతో అనేకమంది విద్యార్థులు అవస్థలు పడుతూ మృతి చెందుతున్నటువంటి పరిస్థితి రోజువారీగా చూస్తున్నాం అయినా దాని పట్ల సరైన విచారణ జరిపి వారికి న్యాయం చేసేటట్లుగా వాటిని పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని హెచ్చరించారు లేనిపక్షంలో విద్యార్థులను అందరినీ ఐక్యం చేసి ఉద్యమాలను చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్, టౌన్ సెక్రటరీ బాలగుని రాకేష్, నాయకులు మహేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అధికారులు అంకితభావంతో పని చేయాలి

**-సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడం,పటిష్టంగా అమలు చేయడం వారి బాధ్యత**

**-నిర్దేశిత గడువులోగా 100శాతం సర్వే పూర్తి చేయాలి**

**-ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ సత్య శారదా సమీక్ష సమావేశం**



**వరంగల్ ప్రతినిధి,నవంబర్ 20(తరంగాలు):**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ, సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించేందుకు మండల ప్రత్యేక అధికారులు అంకితభావంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి కొనుగోలు,ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పురోగతిని ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలానికి ప్రత్యేక అధికారిని వారికి కేటాయించిన మండలాల్లోని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించడం, పటిష్టంగా అమలు చేయడం వారి బాధ్యత అని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు నిర్దేశిత గడువులోగా సజావుగా, సాఫీగా సేకరించేలా నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. ప్రత్తి,వరి,ధాన్యం కొనుగోలుకువద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలిపారు.జిన్నింగ్ మిల్లులకు వచ్చే పత్తి పంటను మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, తేమ శాతం ఆధారంగా రైతులకు చెల్లింపులు జరగాలని అన్నారు.మండల స్థాయి అధికారులతో సమీక్ష జరిపి వారి యెక్క సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని అన్నారు. ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పురోగతి సమీక్షిస్తూ జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 70 శాతం కుటుంబాల వివరాలను నమోదు చేయడం జరిగిందని, నిర్దేశిత గడువులోగా 100శాతం సర్వే పూర్తయ్యేలా ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమీక్షలో ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జెడ్పి సీఈఓ రామిరెడ్డి,సిపిఓ గోవిందా రాజన్,మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రముఖులతో కలిసి “రోడ్డుపై బైటాయించిన ఎంపీ వద్దిరాజు”







భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మహబూబాబాద్ ఏస్పీ క్యాంప్ కార్యాలయం ఎదుట పార్టీ ప్రముఖులతో కలిసి బుధవారం రాత్రి రోడ్డుపై బైఠాయించారు.రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు,ఎస్సీ,ఎస్టీ,బీసీ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు గురువారం మహబూబాబాద్ లో తలపెట్టిన మహాధర్నాకు అనుమతివ్వాలంటూ ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో కలిసి ఆందోళనకు దిగారు.మాజీ మంత్రి, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై మహాధర్నాకు మొదట అనుమతిస్తామని ఏస్పీ మాట ఇచ్చి ఇప్పుడు ముఖం చాటేస్తున్నారంటూ బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు”నశించాలి నశించాలి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవలంభిస్తున్న రైతు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి”,”డౌన్ డౌన్ బీఆర్ఎస్ తలపెట్టిన మహాధర్నాకు అనుమతి స్తామని చెప్పి మాట మార్చిన ఏస్పీ డౌన్ డౌన్”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”,”ఉపసంహరించాలి ఉపసంహరించాలి లగచర్లలో రైతులపై బనాయించిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించాలి”వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి”,” అనుమతివ్వాలి అనుమతివ్వాలి కేటీఆర్ పాల్గొనే మహాధర్నాకు అనుమతివ్వాలి”అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ అంగోతు బింధు, బీఆర్ఎస్ నాయకులు రవికుమార్ నాయక్, యాకూబ్ రెడ్డిలతో పాటు పలువురు పార్టీ ప్రముఖులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల స్ఫూర్తికి విరుద్ధం జీ.వో నెం.29 ను రద్దు చేయాలి

**-పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్రంలోని గ్రూప్-1 నియామకాల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ వర్గాల అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే జి.ఓ. నెంబర్. 29 తక్షణమే రద్దు చేయాలని,గత నియామకాలకు అనుసరించిన పాత జీవో 55 పునరుద్ధరించి దీని ప్రకారమే ఉద్యోగాలు భర్తీ చేయాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు.బుధవారం కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు జీ.ఓ. నెంబర్. 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డ్స్ తో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాజికంగా,ఆర్థికంగా వెనకబడిన వర్గాల ఉద్యోగ అవకాశాల కోసం రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల స్ఫూర్తి కి విరుద్ధంగా జి.ఓ.నెం.29 తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీ ముస్లిం మైనారిటీ వర్గాల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసే కుట్రలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 రద్దు చేసిన తర్వాతనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి, గ్రూప్-1 ఇతర నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి పెద్ద ఎత్తున సంఘటితంగా ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు కావ్య,కాకతీయ యూనివర్సిటీ పి.డి.ఎస్.యు. నాయకులు అభిరామ్ రమేష్, అశోక్, నరేష్, బాల క్రిష్ణ, అనూష,అఖిల,స్వాతి, పృథ్విరాజ్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

# పసి పిల్లలతో పాటు గర్భిణీ స్త్రీలు,బాలింతల ఆరోగ్యం ముఖ్యమే

**-డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్**



**చెన్నారావుపేట,నవంబర్ 19(తరంగాలు):** చంటి పిల్లల ఆరోగ్యంతో పాటు గర్భిణీ స్త్రీలు,బాలింతలు కూడా తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించి బలవర్ధకమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశ్ అన్నారు. బుధ వారం వైద్యాధికారి సరోజతో కలసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురిజాల, కొనాపురం ఉప కేంద్రాలను డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్ సందర్శించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు చిన్న పిల్లలకు సకాలంలో టీకాలు ఇప్పించి వ్యాధుల నుండి రక్షించాలని అన్నారు.చాలా కాలంలో చిన్నపిల్లలకు న్యుమోనియా లాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉదయం సాయంత్రం పిల్లలను ఆరుబయట తిరుగకుండా చూడాలని సూచించారు. చలికాలంలో పిల్లలకు వేడి వేడి ఆహార పదార్థాలు,కాచి వడపోసిన త్రాగునీరు ఇవ్వాలని అన్నారు.ప్రస్తుతం చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు కొబ్బరి నూనె రాసుకుని సూచించారు.చర్మాన్ని పూర్తిగా కప్పి ఉంచే దుస్తులు ధరించాలని అన్నారు. అనంతరం పీహెచ్ సిలో రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ భద్రయ్య,హెచ్ఈఓ విద్యాసాగర్ రెడ్డి,విసిసిఎం రవీందర్,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూ వీసీని కలిసిన పార్ట్ టైం అధ్యాపకులు




**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)** కాకతీయ యూనివర్సిటీలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించడం జరిగింది ఫుల్ వర్క్ లోడ్ తో ఉన్న అందర్నీ మినిమం టైం స్కేల్ గా మార్చాలని కోరడం జరిగింది తమ పరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తారని మిగతావి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని సానుకూలంగా స్పందించడం జరిగింది ఈనెల 25వ తేదీన సోమవారం రోజున మధ్యాహ్నం 2:00 రెండు గంటలకు తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్ టీజీ అప్ట (టి జి. ఎ యు పి టి ఎ )రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం కాకతీయ యూనివర్సిటీలోని ఎస్ డి ఎల్ సి ప్రాంగణం లోగల జాఫర్ నిజాం హాల్లో జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో అన్ని యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొంటారని పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పరిష్కారం మినిమం టైమ్స్ స్కేల్ కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని పార్ట్ టైమ్ అధ్యాపకులు అందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సోల్తి.కిరణ్ గౌడ్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ నాగేశ్వరరావు మోహన్ కుమార్ స్వామి లక్ష్మీనారాయణ సాహితీ సుభాష్ లక్ష్మణ్ రవీందర్ రమేష్ శ్యాంసుందర్ చారి మొదలగు వారు పాల్గొన్నారు

# పలు శుభకార్యాలకు హాజరైన

**గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**





**నర్సంపేట ఆర్సీ, నవంబర్ 20(తరంగాలు):** దుగ్గొండి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బొమ్మనేని తిరుమల - ఇంద్రసేనా రెడ్డి కూతురు పూజిత - వంశీరెడ్డి వివాహ మహోత్సవం వరంగల్ పట్టణంలోని పిడిఆర్ గార్డెన్ లో బుధవారం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం నర్సంపేట పట్టణానికి చెందిన మల్యాల వంశీ కృష్ణ - కావ్య దంపతుల కుమార్తెలు సహాస్ర - హారిని ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమంలో డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, టౌన్ నాయకులు, యువ మోర్చ నాయకులు, పార్టీ నాయకులు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం**



**వరంగల్ ప్రతినిధి, నవంబర్20(తరంగాలు):** ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామానికి చెందిన చీకటి సమ్మయ్య కుమారుడు సందీస్ కుమార్-ప్రవళిక వివాహం బుధవారం మడికొండలోని కరిష్మా గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహా మహోత్సవానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అదితిగా హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.వీరితో పాటు సిలువేరు కుమార స్వామి, పింగిళి రమేష్ రెడ్డి,రాజు, రమేష్,శివలింగం,రాజిరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు


# ఖమ్మం 53వ డివిజన్లో బిజెపి సభ్యత్వాలు పూర్తి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** 53వ డివిజన్లో బిజెపి సభ్యతాలు 1000 పూర్తి చేసి ఖమ్మం జిల్లా బిజెపిపార్టీకార్యాలయంలో జరిగిన సన్మాహసమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాపారావు కి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సమక్షంలో అందజేశారు,జిల్లా అధికార ప్రతినిధి వెంకటనారాయణయాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 53వ డివిజన్ 142,143,144,146,147,148 బూత్ లలో ప్రతి ఇంటింటికి వెళ్లి పార్టీ సభ్యత్వాలు పూర్తి చేశామని , వికసిత భారత అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములుగా ఉన్నారని , అభివృద్ధి చెందిన భారత నిర్మాణమే మోదీ లక్ష్యమని, ప్రతి ఒక్కరు కూడా కులమతాలకు అతీతంగా బిజెపి సభ్యత్వాలుపొందరని , ఈ సభ్యత్వాల మహా యజ్ఞంలో బూత్ అధ్యక్షులు డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ డి శ్రీలత ,టీ రవీందర్ దాసరివీరభద్రం, ఉపేంద్ర,ఎమ్ మల్లికార్జున్, ఎస్.కె. ఆసిఫ్,ఉన్నారని తెలిపారు,ఈకార్యక్రమంలో సన్నే ఉదయ ప్రతాప్, విద్యాసాగర్,సుబ్రహ్మణ్యం, శీలంపాపారావు, అంజయ్య, సరస్వతి, పాల్గొన్నారు.

# ఏపీ రోడ్లపై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**-ఔట్ సోర్సింగ్, టోల్ ఫీజు.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఏపీలో గ్రామీణ రహదారుపై ప్రభుత్వం సంచలన నిర్ణయం తీఆసుకుంది. ఇప్పటికే రాష్ట్రంలో జాతీయ రహదారులు మినహాయిస్తే రాష్ట్ర రహదారులు, ముఖ్యంగా గ్రామీణ రహదారులు దారుణంగా ఉన్నాయి. వీటిపై గుంతల్ని పూడ్చేందుకు ఈ మధ్యే పాట్ హెూల్ ఫ్రీ ఏపీ పేరుతో ప్రభుత్వం ఓ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం ప్రకటించారు. ఇకపై జాతీయ రహదారుల తరహాలో గ్రామీణ రహదారుల్ని కూడా అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలో రహదారుల పరిస్థితి దృష్ట్యా వీటి నిర్వహణను ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయించినట్లు సీఎం చంద్రబాబు ఇవాళ అసెంబ్లీలో ప్రకటించారు. అయితే తొలుత దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని నిర్ణయించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో ముందుగా ఈ ప్రయోగం చేయనున్నారు. విజయవంతమైతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించబోతున్నారు. అలాగే వీటిపై టోల్ ఫీజు కూడా వసూలు చేయబోతున్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామీణ, మండల, రాష్ట్ర రహదారుల్ని ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నిర్వహించేలా

# వరంగల్ పై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి కి ధన్యవాదములు

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హన్మకొండ ప్రతినిధి నవంబర్ 20 (తరంగాలు)** హనుమకొండ లో ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరా మహిళ శక్తి,ప్రజా పాలన విజయోత్సవ సభకు విచ్చేసిన ముఖ్య అతిథి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,సభాధ్యక్షుడు జిల్లా అధ్యక్షులు,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మంత్రి కొండా సురేఖ,మంత్రి సీతక్క,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్,మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,వరంగల్ ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,మంత్రులు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ దప్పు జ్ఞాపిక,గజమాలతో ముఖ్యమంత్రి ని సన్మానించారు.అనంతరం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవ సభ వరంగల్ గడ్డపై నుంచి మొదలు కావడం చాలా ఆనందంగా ఉంది, సీఎం వరంగల్ పై వరాల జల్లు కురిపించడం వరంగల్ ప్రజలు చేసుకున్న పుణ్యం అని అండర్ డ్రైనేజ్,వరంగల్ ఎయిర్పోర్ట్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు బడ్జెట్ కేటాయించినందుకు, ముఖ్యమంత్రి చల్లని చూపు వరంగల్ పై ఉన్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ కార్యక్రమంలో రాష్ట్రం లోని నలుమూలల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను అని డాక్టర్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన
# తన్నీరు నాగేశ్వరరావు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఎన్టీఆర్ జిల్లా/విజయవాడ విజయవాడలోని ఇంద్రప్రస్థానం హెూటల్ నందు పెనుగంచిప్రోలు మండలం సుబ్బాయి గూడెం గ్రామ సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు గారి మనవరాలి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్కపూడి గాంధీ, వైఎస్ఆర్సిపి మాజీ మండల పార్టీ అధ్యక్షులు వూట్ల నాగేశ్వరరావు, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, అడ్వకేటర్ ఎన్.ఎస్ రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.బి

# కరోనా కల్లోలంలోనూ చంద్రబాబు కంటే తక్కువ అప్పులు

**-జగన్.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
చంద్రబాబు హయాంలో వార్షిక అప్పుల వృద్ధి రేటు 19.54 శాతం ఉంటే, తమ పాలనలో 13.57 శాతం మాత్రమేనని వైఎస్ జగన్ చెప్పారు. కొవిడ్ కారణంగా రాష్ట్ర ఆదాయం భారీగా తగ్గిపోయినా పరిమితికి లోబడే అప్పులు చేశామని తెలిపారు.కరోనా కల్లోలంలో దేశ వృద్ధి రేటు కూడా పడిపోయిందని గుర్తుచేశారు.టీడీపీ హయాంలో 11వ స్థానంలో ఉన్న రాష్ట్ర పారిశ్రామిక రంగం వైసీపీ పాలనలో 9వ స్థానానికి చేరిందని పేర్కొన్నారు.

# వికలాంగుల హక్కుల పోరాట సమితి ధర్నా

**-ధర్నాకు సంఘీభావం తెలిపిన మందకృష్ణ మాదిగ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
కలెక్టర్ కార్యాలయం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి చేస్తున్న ధర్నాకు సంఘీభావం మందకృష్ణ మాదిగ తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలక్షన్ లో మాట ఇచ్చి సంవత్సరం గడిచిన వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు నుండి 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు . అలాగే వితంతువులకు ఆసరా పెన్షన్ పెంచలేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాట ప్రకారం ఇచ్చిన హామీ ను వెంటనే హామీలు చేసింది . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని గతంలో ఉన్న ప్రభుత్వాలు మాట ఇచ్చి వెంటనే ఒక నేల రోజులు లోపు అమలు చేయడం జరిగింది . కానీ రెవంత్ రెడ్డి మాట తప్పినాడ కావున ఈనెల 26 తారిఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి కి పిలుపునివ్వటంజరిగింది . హైదరాబాద్ లో జరిగే ధర్నాకు లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తరలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పాలకితి సీతారాములు , ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం , అధికార ప్రతినిధి తోటపల్లి నాగరాజు , జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుప ఉపేంద్ర , ప్రధాన కార్యదర్శి గుడి బండ్ల సురేష్ , ఖమ్మం టౌన్ గౌరవ సలహాదారులు వేముల ఉపేంద్ర , మహిళా ఇరుకు భూ లక్ష్మీ , కొణిజర్ల మండల అధ్యక్షుడు బానోత్ సైదులు ,బోనకల్ మండల సాదినేని భద్రయ్య , ఖమ్మం రూరల్ మండల నాయకులు దగ్గుపాటి ఉపెంద్ర ,విద్యార్థి విభాగం అధ్యక్షుడు చేరుకుపల్లి శ్రీను,కాశీ మళ్ళీ వీరాస్వామి,ముదిగొండ మండల నాయకులు వెల్పుల వెంకయ్య ,గుంజాలూరి రాంబాబు, తిరుమలాయపాలెం మండల నాయకులు సైదా భీ,మల్సారు , నెలకోండపల్లి మండల నాయకులు లక్ష్మణ్ , బజార్ మంగమ్మ,కూసుమంచి మండల నాయకులు మల్లిఖార్జున , వీరభద్రం , ఎంఎస్పి జాతీయ నాయకులు ఎపూరి వెంకటేశ్వరరావు,ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య , ఎంఎస్పి జిల్లా నాయకులు బచ్చలకూరి వెంకటేశ్వరరావు,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సునీల్,రాము,నూకలు నాగేశ్వరరావు,బాకీ శ్రీను,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తరుగు,తాలు పేరుతో కోతలు విధించొద్దు





**-గన్ని బ్యాగుల కొరత లేకుండా చుడాలి**
**-ధాన్యం శుద్ధి యంత్రాలను అదనంగా ఏర్పాటు చేయాలి**
**-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి..**
**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**





**వరంగల్ ప్రతినిధి,20 నవంబర్(తరంగాలు):**
ఎక్కడ కూడా తరుగు,తాలు పేరిట కోతలు విధించకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలతో పాటు రాయపర్తి కాటన్ జిన్నింగ్ మిల్లు ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు తెచ్చిన ధాన్యాన్ని పరిశీలించి, ఇప్పటివరకు ఎంత పరిమాణంలో ధాన్యం సేకరించారు.రైస్ మిల్లులకు ఎంత ధాన్యం తరలించారని తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.గన్ని బ్యాగుల కొరత నెలకొనకుండా చూడాలని, నిర్దేశిత మిల్లులకు వెంటనే ధాన్యం తరలింపు కోసం లారీలు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని తెలిపారు. రైతులు నుండి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్లైన్లో ట్యాబ్ ఎంట్రీలను పూర్తి చేయాలన్నారు.ఎక్కడ కూడా రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.పత్తి కనీస మద్దతు ధరకు కొనుగోలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం శుద్ధి యంత్రాలను పరిశీలించి, అదనంగా శుద్ధి యంత్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద ఉన్న రైతులను కలిసి వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సన్నాలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాలుకు 2320 రూపాయల తో పాటు బోనస్ రూపంలో ప్రభుత్వం 500 రూపాయలు చొప్పున చెల్లిస్తుందని తెలిపారు. యాసంగి సీజన్లో అందుబాటులో ఉండే సాగునీటి వసతికి అనుగుణంగా అధిక దిగుబడిని అందించే పంటలను మేలు రకానికి చెందిన వంగడాలను విత్తుకోవాలని హితవు పలికారు.ఎలాంటి సందేహాలు ఉన్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోవాలని తెలిపారు.కలెక్టర్ వెంట



జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి, డీసీ ఓ నీరజ, తదితరులు ఉన్నారు.

# కొడకండ్ల మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా











**-పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది**
**-ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులందరికి శుభాకాంక్షలు**
**-నూతన కమిటి సభ్యులు రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలి**
**-పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝూన్సీ రెడ్డి**

**కొడకండ్ల,నవంబర్20(తరంగాలు):**
కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని ఝూన్సీ రెడ్డి అన్నారు.బుధవారం కొడకండ్ల మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశశ్విని ఝూన్సీ రేడ్డి, రాష్ట్ర ఎస్టీ,ఏస్సీ సేల్ చైర్మన్ ప్రితం కుమార్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన నల్లా అండాలు శ్రీరామ్,వైస్ చైర్మన్ ఇరెంటి సాయి కృష్ణ తో పాటు మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా డబ్బు చప్పుల్లు,డీజే పాటలు, మహిళలు బోనాలతో అతిథులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా పాలకుర్తి ఎంమ్మెల్యే యశశ్విని ఝూన్సీ రెడ్డీ మాట్లాడుతూ పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుందని అన్నారు. నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు.కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలని,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది. బీఆర్ఎస్ విధ్వస పాలన నుండి రాష్ట్రం ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయనిస్తుధని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు.. నియోజకవర్గ నాయకులు, బ్లాక్,మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL / 2022 / 83463

# జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలను అంద జేయాలి

**-జర్నలిస్ట్ సంక్షేమ పథకాలకు, అక్రిడేషన్ కార్డులకు లింకు పెట్టవద్దు..**
**-ప్రభుత్వ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అమలు చేయాలి**
**-తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు టీఎస్ ఆధ్వర్యంలో వినతి**



**హైదరాబాద్,నవంబర్ 20(తరంగాలు) :** జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అందించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హరీష్ కుమార్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అన్ని జర్నలిస్ట్ యూనియన్లకు అక్రిడేషన్ కమిటీలో భాగస్వామ్యం కల్పించాలని వారు కోరారు.నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యుజె(ఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగొని పురుషోత్తం, టీఎస్ జెయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపాని నాగరాజు, రాష్ట్ర నాయకులు క్రాంతికుమార్ లు కమిషనర్ ను కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణలో జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రత, హక్కులను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని వారు అన్నారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు వంటి అనేక సమస్యలను నివారించాలని వారు కోరారు.జర్నలిస్టుల భద్రతను సమర్ధవంతంగా పరిరక్షించేందుకు జర్నలిస్టుల రక్షణ చట్టం తప్పనిసరిగా రూపొందించి అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా జర్నలిస్టుల సంక్షేమ పథకాలకు అక్రిడిటేషన్ లింకును తీసివేయాలని, ప్రస్తుత పరిస్థితుల్లో అక్రిడిటేషన్ కార్డులు పొందని అనేక మంది జర్నలిస్టులు తమ వృత్తి సేవలను కొనసాగించడంలో తీవ్రమైన ఆర్థిక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రతి జర్నలిస్టుకు అదే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా జర్నలిస్టులపై దాడుల నివారణ కోసం కమిటీలను నియమించాలని, బాధితులకు న్యాయం అందించడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, రాష్ట్ర స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల, స్థలాలు కేటాయించడంలో ప్రస్తుత యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించే సంఘాలకు మాత్రమే కాకుండా ప్రభుత్వం స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు (వీరంతా జర్నలిస్టులే) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే చిన్న పత్రికలకు ఎంప్యానల్ మెంట్ చేయాలని వారు కోరారు. తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, చిన్న పత్రికలు, మీడియాకు ఆర్థిక సాయం అందించడానికి ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు.జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకం రూపొందించాలని వారు కోరారు. గత ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టామని చెబుతున్నది ఈ నేపథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి గత ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై సమగ్ర నివేదికతో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల వృత్తి నిర్వహణలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటున్నారని, వార్తల సేకరణలో ప్రమాదకర పరిస్థితులు, ఆరోగ్య ప్రమాదాలు, వృత్తి సంబంధిత బెదిరింపులకు గురవుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కాపాడడానికి ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ పథకం ద్వారా జర్నలిస్టుల ఆసుపత్రి చికిత్సలు, ప్రమాద బీమా, ఆరోగ్య సంబంధిత సహాయాలు పొంద గలగాలని, జర్నలిస్టుల సురక్షిత భవిష్యత్తు కోసం ఈ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ డిమాండ్లను కమిటీ దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎన్నికైన గురిజాల బాలిక సిరి










**నర్సంపేట ఆర్సీ,నవంబర్ 20(తరంగాలు):** నర్సంపేట మండలం గురజాల గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మొగులోజు సిరి తండ్రి మొగులోజు రాజు జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎన్నికయింది. తండ్రి దేశం కోసం జవాన్ కావాలనుకున్నాడు.భారత సరిహద్దులో సేవలు అందించాలనుకున్నాడు. పేదరికంతో పాటు వృద్ధాప్యంలోనున్న తల్లిదండ్రుల సంరక్షణతో ఆశయం ఆగిపోయింది.ఐతేనేం కన్న కూతురుతో తన కల నెరవేర్చాలని అనుకున్నాడు. దేశం తరుపున తన కూతురు ఆడాలనుకున్నాడు.తన కుమార్తెలోని ఆట పైనున్న ఆసక్తిని గ్రహించి తర్ఫీదు ఇప్పించాడు.అంతే,14 యేట చిన్న వయస్సులోనే అత్యంత ప్రతిభ కనబరచి అండర్-17 జాతీయ క్రీడ ఐన హాకీ జాతీయస్థాయి పోటీలకు ఎన్నికై అబ్బుర పరిచింది. కనీసం ఇల్లు కూడా లేని నిరుపేద కుటుంబానికి చెందిన మొగులోజు సిరి తండ్రి మొగులోజు రాజు నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు సిరి జాతీయ క్రీడ హాకీ అండర్-17 విభాగంలో జాతీయ స్థాయికి ఎన్నికై ఈ నెల 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రం రోతక్ జిల్లాలో జరుగు జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర జట్టు తరుపున హాకీ ఆడబోతున్నట్లు గురిజాల ఉద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు, వ్యవస్థాపకులు గొలనకొండ వేణు, ప్రధాన కార్యదర్శి చుక్క రాజేందర్ గౌడ్ బుధవారం మీడియాకు తెలిపారు.గురిజాల గ్రామానికి చెందిన మొగులోజు రాజు వడ్రంగి పనిచేస్తూ జీవనంకొనసాగిస్తున్నాడు. చిన్నత్తనంలోనే తన కూతురు సిరిలోని ఆటలపై ఉన్నమక్కువను గ్రహించిన తల్లిదండ్రులు రాజు, రజిత పేదరికంలో ఉన్నప్పటికీ తన కూతురును ఎలాగైనా దేశం కోసం ఆడించాలని అనుకున్నారు. దాని కోసం ఆదిలాబాద్ తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ను ఎంచుకొని అందులో చేర్పించారు. చదువుతో పాటు సిరి హాకీ క్రీడ కోచ్ పెద్దివారు శ్రీనివాస్ దగ్గర పూర్తి స్థాయిలో శిక్షణ పొంది మెలకువలు నేర్చుకుంది. ఈ నెల 11,12,13 తేదీలలో నిజామాబాద్ జిల్లాలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 68 వ, వార్షికోత్సవం సందర్భంగా నవ్య భారతి గ్లోబల్ హైస్కూల్ లో సిరి ఆదిలాబాద్ జిల్లా జట్టు తరుపున హాకీ క్రీడ ఆడి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యింది. ఈ నెల నవంబర్ 22 నుండి 27 వరకు హరియాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రం తరుపున జాతీయ స్థాయిలో ఆడనుంది. ఉద్యోగుల ఐక్యవేదికతో పాటు గ్రామ ప్రజలు సిరిని అభినందించి జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు. దీంతో ఎనిమిదవ తరగతి చదువుతున్న సిరి అందరికి స్ఫూర్తిగా నిలుస్తుంది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..



**వరంగల్ ప్రతినిధి, నవంబర్ 20(తరంగాలు):** హాసన్ పర్తి మండలం ఏర్రగట్టు గుట్ట బాలాజీ గార్డెన్స్ లో ఎల్ఐసి జనరల్ సెక్రెటరీ (ఎమ్మెల్యే మేనల్లుడు) మర్రి ప్రభాకర్ కుమార్తె వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఎమ్మెల్యే తో పాటు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కేఆర్ దిలీప్ రాజ్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు రూల్స్ పాటించాలి ఎస్సై...

**ఆటో నడిపే డ్రైవర్లు అందరూ డ్రైవర్ యూనిఫాం ధరించాలి...**







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ:**
**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
కంచికచర్ల మండలంలో ఆటో డ్రైవర్లు అందరూ రూల్స్ ను పాటించి, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు అన్నారు.ఈ సందర్భంగా కంచికచర్ల మండలంలో ఆటోడ్రైవర్లందరికీ పలు సూచనలను చేశారు.ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సూచించారు...మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు...అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు...డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై సూచించారు.

## ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఏపీలో రూ.85 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి..ఎస్ఐపీబీ నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం పీడీయాక్ట్ పటిష్టం చేస్తూ సవరణ బిల్లుకు ఆమోదం లోకాయుక్త చట్ట సవరణ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు నిర్ణయం ఈగల్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ విభాగం ఏర్పాటు అమరావతి సాంకేతిక కమిటీ ప్రతిపాదనలకు ఆమోదం స్పోర్ట్స్, పర్యాటక పాలసీలకు ఏపీ కేబినెట్ ఆమోదం ఏపీ టవర్ కార్పొరేషన్ ఫైబర్‌గ్రిడ్‌లో విలీనం కాంట్రాక్టర్లకు మొబలైజేషన్ అడ్వాన్స్‌ల పునరుద్ధరణ దేవాలయ కమిటీల్లో ఇద్దరు సభ్యులకు చోటు కల్పించేలా..చట్టసవరణ బిల్లుకు కేబినెట్ ఆమోదం



# మినాక్షిచౌదరికి మరో ఛాన్స్

'తండేల్' సినిమాతో ఫుల్ బిజీగా ఉన్నారు నాగచైతన్య. ఆ తరవాత 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నాడు. స్క్రిప్ట్ పనులు దాదాపు పూర్తయ్యాయి. ఇప్పుడు నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల కోసం ఎంపిక జరుగుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా మీనాక్షి చౌదరిని ఎంచుకొన్నట్టు చిత్ర వర్గాల నుంచి సమాచారం. చైతూ పక్కన నటించడం మీనాక్షికి ఇదే మొదటిసారి.. ఈ కాంబో ఫ్రెష్ గా ఉంటుందని చిత్రబృందం అనుకుంటోందట. ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా నటించబోతోందని కూడా వార్తలు వస్తున్నాయి. దాంతో ఈ సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండబోతున్నట్టు ఫిక్సయింది. మీనాక్షి చౌదరి ఈ ఏడాదంతా బిజీ బిజీగా గడుపుతోంది. సంక్రాంతికి ఆమె నటించిన 'గుంటూరు కారం' విడుదలైంది. మహేశ్‌కు మరదలుగా కనపించింది. ఇటీవల విడుదలైన 'లక్కీ భాస్కర్'తో సూపర్‌హిట్ అందుకుంది. మొన్నే మట్కా విడుదలైంది. ఈ వారంవిడుదల కానున్న మెకానిక్ రాకీలో కూడా ఆమె కథానాయికగా నటించింది. 2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానున్న 'సంక్రాంతికి వస్తున్నాం'లో కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ బిజీయెస్ట్ కథానాయిక గా మారింది మీనాక్షి. ప్రస్తుతం తన చేతిలో నాలుగు సినిమాలున్నాయి. ఇప్పుడు చైతూ సినిమా కూడా యాడ్ అయింది.




# రిలీజ్‌కు ముందే పుష్ప-2 రికార్డు

పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా అరుదైన రికార్డును సాధించింది ఈ చిత్రం. అమెరికా అడ్వాన్స్ బుకింగ్స్‌లో తాజాగా 1 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వసూలు చేసింది ఈ చిత్రం. సినిమా విడుదలకు ఇంకా 15 రోజులు ఉండగా.. ఇప్పుడే 1 మిలియన్ కలెక్ట్ చేయడంతో అమెరికాలో ఈ ఫీట్ సాధించిన ఫస్ట్ సినిమాగా నిలిచింది. అయితే విడుదలకు ముందే ఈ రేంజ్‌లో బుకింగ్స్ ఉంటే ఇంకా విడుదలయ్యాకా ఎలా ఉంటుందో అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.



# జాన్వీ కపూర్‌లో ఈ టాలెంట్ కూడా ఉందా..!

బాలీవుడ్ ముద్దగుమ్మ జాన్వీ కపూర్ హీరోయిన్ గా హిందీలో రాణిస్తుంది. అలాగే తెలుగులోకి రీసెంట్ గా ఎంట్రీ ఇచ్చి భారీ హిట్ అందుకుంది. హిందీలో వరుసగా సినిమాలు చేసినా అవి ఈ అమ్మడికి అంతగా గుర్తింపు తీసుకురాలేదు. కానీ తెలుగులో ఎన్టీఆర్ తో చేసిన దేవర సినిమా జాన్వీ క్రేజ్ ను డబుల్ చేసింది. తొలి తెలుగు సినిమాతోనే భారీ విజయాన్ని అందుకుంది. అలాగే ఇప్పుడు తెలుగులో క్రేజీ ఆఫర్స్ అందుకుంటుంది. ప్రస్తుతం దేవర 2లోనూ నటిస్తుంది జాన్వీ. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ బుచ్చిబాబు కాంబోలో వస్తున్న సినిమాలోనూ జాన్వీ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాదు. అలాగే పలు హిందీ ప్రాజెక్ట్స్ కూడా ఓకే చేసింది ఈ ముద్దుగుమ్మ. జాన్వీ కపూర్ నటి మాత్రమే కాదు.. మంచి పెయింటర్ కూడా.. తాజాగా సోషల్ మీడియాలో ఆమె వేసిన పలు పెయింటింగ్స్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఈ ఫోటోలు చూసిన నెటిజన్స్ షాక్ అవుతున్నారు.జాన్వీ అద్భుతంగా పెయింట్ చేసింది. ఈ అందాల భామతో ఇంత టాలెంట్ ఉందా.,. అంటూ అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఇక ఈ ఫోటోలకు " మా డాడీ నన్ను పెయింటింగ్స్ పట్టుకొని ఓ స్టూడెంట్ లాగా ఫోటో దిగమని చెప్పాడు.



# సంక్రాంతికి వస్తున్నాం..

## థియేటర్లలోకి వచ్చే టైం చెప్తామంటున్న వెంకటేశ్ టీం

యాక్టర్ వెంకటేశ్ నటిస్తోన్న తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఎఫ్2, ఎఫ్3 సినిమాల తర్వాత మరోసారి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. 3గా వస్తోన్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఈ మూవీ టైటిల్‌తోపాటు ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో వెంకటేశ్ లుంగీ ధరించి సీరియస్‌గా తుపాకీ పట్టుకుని ఉండగా.. ఓ వైపు ఐశ్వర్య రాజేశ్ చీరలో.. మరోవైపు మీనాక్షి చౌదరి మోడ్రన్ అవతార్‌లో కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని 2025లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుండగా.. రేపు ప్రెస్‌మీట్‌లో విడుదల తేదీని ప్రకటిస్తామని తెలియజేశారు మేకర్స్. భారీ బడ్జెట్‌తో కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే , ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# నయనను మాజీ ప్రియుడు యాక్టింగ్ చేయవద్దన్నాడట..!





లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రొఫెషనల్‌గా ఎంత పాపులారిటీ సంపాదించుకుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గతంలో పర్సనల్ లైఫ్‌కు సంబంధించి రిలేషన్ షిప్స్‌తో తరచూ వార్తల్లో ఉంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచేది. ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా విఘ్నేశ్ శివన్‌తో వైవాహిక జీవితాన్నిఎంజాయ్ చేస్తోంది నయనతార. అయితే నటుడు, కొరియోగ్రఫర్ ప్రభుదేవాతో చాలా ఏండ్ల క్రితం రిలేషన్ షిప్‌లో ఉన్న ఈ భామ 2011లో పెండ్లికి కూడా రెడీ అయిందని.. వెడ్డింగ్‌కు కొన్ని రోజుల ముంద ప్రభుదేవా-నయనతార విడిపోయారని వార్తలు వచ్చాయని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీలో రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది. తెలుగులో వచ్చిన శ్రీరామరాజ్యం తన చివరి సినిమా అనుకున్నానంది నయనతార . తాను సినిమాలను విడిచిపెట్టాలని ఎప్పుడూ కోరుకోలేదని.. అయితే తన మాజీ బాయ్‌ఫ్రెండ్ తనను పెళ్లి చేసుకోవాలంటే యాక్టింగ్ వదిలేయాలని షరతు పెట్టినట్లు చెప్పింది. పెళ్లికి ముందు నటించడం మానేయమని అప్పటి తన ప్రియుడు కండిషన్ పెట్టాడని స్పష్టం చేసింది. దివంగత లెజెండరీ దర్శకుడు బాపు డైరెక్ట్ చేసిన శ్రీరామరాజ్యంలో నయనతార సీతగా నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ చివరి రోజున ఇదే తన చివరి సినిమా అని భావోద్వేగానికి కూడా లోనైంది. అయితే ఆ తర్వాత మాత్రం అలాంటి షరతులేమి లేకుండా సినిమాల్లో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది నయనతార. మొత్తానికి సినిమాలు వద్దని చెప్పింది ప్రభుదేవానే అంటూ పరోక్షంగా హింట్ ఇచ్చేసిందని ఇండస్ట్రీ అంతా తెగ చర్చ నడుస్తోంది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**